




# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

కర్నూలు నంద్యాల

గురువారం | 05 జూన్ 2025

పేజీలు 8


విజయవంతంగా

# వెన్నుపోటు దినోత్సవం

- నిరసన ర్యాలీలో భారీగా పాల్గొన్న వైసీపీ శ్రేణులు




వెన్నుపోటు దినోత్సవం ర్యాలీ నిర్వహిస్తున్న వైసీపీ నేతలు

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాలలో వైయస్సార్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన వెన్ను పోటు దినోత్సవం భారీ ర్యాలీకి విశేష స్పందన లభించింది. పెద్ద ఎత్తున వైయస్సార్‌సీపీ కార్యకర్తలు, నాయకులు పట్టణ ప్రజలు ర్యాలీలో పాల్గొని విజయవంతం చేశారు. వైసీపీ అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా వెన్నుపోటు దినోత్సవంగా నంద్యాలలో వైయస్సార్ పార్టీ పరిశీలకురాలు ఎమ్మెల్సీ కల్పతరెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్‌బాషా, మాజీ ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, ఇతర ముఖ్య నాయకుల ఆధ్వర్యంలో ఉదయానంద రెసిడెన్సీ నుంచి భారీ ర్యాలీగా బయలుదేరి జిల్లా కలెక్టర్ కార్యాలయంకు చేరుకుని జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్‌కు వినతిపత్రం అందజే శారు. అనంతరం ఎమ్మెల్సీ కల్పలతరెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికా రం చేపట్టి సంవత్సర కాలం కావస్తున్నా ఎన్నికల సందర్భంగా ప్రజలకు చెప్పిన సూపర్‌సిక్స్ పథకాలలో ఏ ఒక్కటి నేటికి అమలు చేయలేదని అన్నారు. ప్రజలకు వెన్నుపోటు పొడిచి అధికారాన్ని

మిగతా 2లో



ర్యాలీలో పాల్గొన్న వైసిపి నాయకులు, కార్యకర్తలు

- కూటమి సర్కార్ పట్ల ప్రజల్లో వ్యతిరేకత
- సూపర్ సిక్స్ అమలు చేయాలని వైసీపీ నేతల డిమాండ్
- వెన్నుపోటు నిరసన పేరుతో ర్యాలీ, కలెక్టరేట్ ముందు ధర్నా

**కర్నూలుక్రైం, మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది కావుస్తున్నా ప్రజా సంక్షేమాన్ని గాలికొదిలేసిందని, సూపర్ సిక్స్ పేరుతో ప్రజలను మోసం చేసిందని వైసిపి కర్నూలు పార్లమెంట్ పరిశీలకులు గంగుల ప్రభాకర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు ఎస్‌వి మోహన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే హఫీజ్ ఖాన్, కెడిసిసి బ్యాంక్ చైర్మన్ విజయ మనోహరి, అహ్మద్ అలీఖాన్‌లు పేర్కొన్నారు. బుధవారం వైసిపి ఆద్వర్యంలో వెన్నుపోటు పేరుతో నిరసన కార్యక్రమాన్ని కలెక్టరేట్ ఎదుట నిర్వహించారు. శ్రీకృష్ణ దేవరాయ సర్కిల్ నుండి కలెక్టరేట్ వరకు పెద్ద ఎత్తున వైసిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొని మోటర్ సైకిల్ ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు.

మిగతా 2లో



వినతిపత్రం అందచేస్తున్న నాయకులు

## ప్రజా సంక్షేమాన్ని గాలికొదిలేసిన

# కూటమి ప్రభుత్వం




ధర్నాలో పాల్గొన్న వైసిపి నాయకులు

వెన్నుపోటు గొడ్డలిపోటు అంటేనే

# గుర్తొచ్చే ఏకైక పార్టీ వైసీపీనే..!

- గత ఐదేళ్లుగా రాష్ట్రాన్ని ఎంతో విధ్వంసం చేశారు
- వైసీపీ పార్టీ ఉనికి కోసమే డ్రామాలు చేస్తున్నారు
- రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏడాది కాలంగా సుపరిపాలన కొనసాగుతుంది
- ఎమ్మిగనూరు మీదుగా రైల్వే ఏర్పాటుకు ప్రతిపాదన
- ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బీవీ

కబ్జాకు గురైన

# ప్రభుత్వ స్థలం..!!

- లక్షలు విలువ చేసే స్థలాలు కబ్జా..?
- కబ్జాకు పాల్పడిన గ్రామ ఉపసర్పంచ్..
- పట్టించుకోని గ్రామ పంచాయతీ అధికారులు..!

2లో



గ్రామ ఉప సర్పంచ్ కబ్జా చేసిన స్థలం దృశ్యం

మహిళలను ఆదుకునేలా వ్యవస్థను

# బలోపేతం చేయాలి

- కర్నూలు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



మాట్లాడుతున్న కలెక్టర్ రంజిత్ బాషా

**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న మహిళలను ఆదుకునేలా క్షేత్రస్థాయిలో వ్యవస్థలో బలోపేతం చేయాలని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా ఐసిడిఎస్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో మిషన్ శక్తి కార్యక్రమంలో భాగంగా మహిళల కోసం అమలుచేస్తున్న వన్ స్టాప్ సెంటర్, మహిళా హెల్ప్‌లైన్, నారీ అదాలత్, శక్తి సదన్ తదితర కార్యక్రమాల అమలుపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వన్ స్టాప్ సెంటర్ ద్వారా అందిస్తున్న సేవలను అడిగి తెలుసుకున్నారు.

మిగతా 2లో

సూర్య www.suryaa.com



# మహిళలను ఆదుకునేలా వ్యవస్థను బలోపేతం చేయాలి

(మొదటి పేజి తరువాయి)

వన్ స్టాప్ సెంటర్‌లో అందించే సేవలకు సంబంధించి రిజిస్టర్లు కచ్చితంగా మెయింటైన్ చేయాలని ఆదేశించారు. వన్ స్టాప్ సెంటర్ భవన నిర్మాణం అసంపూర్ణంగా ఉందని కలెక్టర్ దృష్టికి తీసుకురాగా వెంటనే ఎస్టిమేట్స్ రూపొందించి తనకు పంపాలని కలెక్టర్ ఐసిడిఎస్ పిడిని ఆదేశించారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ హుస్సేన్‌పీరా, ఐసిడిఎస్ పిడి నిర్మల, డిఎంహెచ్ఓ శాంతికళ, సెట్కూరు సిఈఓ వేణుగోపాల్, విద్యా శాఖ అధికారి శామ్యూల్ పాల్ తదితరులున్నారు.

# కబ్జాకు గురైన ప్రభుత్వ స్థలం..!!

**పెద్దకడుబూరు మేజర్ న్యూస్:** పెద్దకడుబూరు మండల పరిధిలోని జాలవాడీ గ్రామంలోని సర్వే నెంబరు 262 లో1.00ఒక ఎకరం భూమికి పైగా ఉన్న స్థలాన్ని అధే గ్రామానికి చెందిన ఓ చోట నాయకుడు ఏకంగా భూమిని కబ్జాకు పాల్పడినట్లు గ్రామస్తులు ద్వారా అందిన సమాచారం. ముఖ్యంగా ఈస్థలం ఖాళీగా ఉన్న సమయంలో అప్పటి గ్రామ పెద్దలు కొంత స్థలంను ఆర్టీసీ బస్టాపు కొరకు మరికొంత స్థలాన్ని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు కొంత స్థలంను కేటాయించినట్లు గ్రామస్థులు అంటున్నారు. మిగిలిన స్థలంను లక్షలాది రూపాయలు విలువ చేసే భూమిని అక్రమంగా కబ్జాకు పాల్పడడం జరిగిందని స్థానికులు చెబుతున్నారు. లక్షలాది రూపాయలు విలువ చేసే భూమి అన్యాక్రాంతం కావడంతో కనీసం గ్రామ సర్పంచ్. పంచాయతీ కార్యదర్శి. రెవెన్యూ అధికారులు కూడా ఏమాత్రం పట్టించుకోవడం లేదన్న విమర్శలు గ్రామంలో సర్వత్రా వ్యక్తమవుతున్నాయని పలువురు తెల్పుతున్నారు.అధికారులు స్పందించి కబ్జాకు గురైన ప్రభుత్వ స్థలాలను తిరిగి స్వాధీనం చేసుకుని ఇతర ప్రభుత్వ కార్యాలయాలకు ఉపయోగ పడే విధంగా చర్యలు తీసుకోవాలని పలువురు గ్రామస్తులు అధికారులను కోరుతున్నారు.

# ఫ్యాక్షన్ గొడవలకు యువత దూరంగా ఉండాలి



వీధులలో కలియతిరుగుతున్న సీఐ విజయభాస్కర్

**గోనెగండ్ల,మేజర్ న్యూస్:** ప్రజలు ఫ్యాక్షన్ గొడవలకు యువత దూరంగా ఉండాలని తల్లిదండ్రులు తమ పిల్లలకు మంచి చదువులు చదివించుకోవాలని గోనెగండ్ల సీఐ విజయ భాస్కర్ నెరుడుప్పల ప్రజలను కోరారు. గ్రామంలో ప్రజలకు పోలీసు చట్టాలు, కోర్టు న్యాయం పట్ల అవగహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇటీవల పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల గ్రామీణా ప్రాంతాలలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. గ్రామంలో సీఐ విజయభాస్కర్ పర్యటించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సీఐ మాట్లా డుతూ గ్రామాలలో కొంతమంది ఘర్షణలు లేపేందుకు చూస్తేంటారు వారి మాటలు నమ్మరాదన్నారు. గ్రామాలాలో అసాంఘిక కార్యక్రమాలు జరుగుతూ ఉంటే వాటిని మా దృష్టికి తీసుకురావాలన్ని గ్రామాలస్థులకు సూచించారు. సమాచారం ఇచ్చిన వారి పేర్లు అడ్రస్ గోప్యంగా ఉంచుతామన్నరు. ద్విచక్రవాహనాలలో ప్రయాణించే సమయంలో తప్పక రోడ్డు జాగ్రత్తలను పాటించాలని కోరారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదన్నారు. ఇటీవల సైబర్ క్రైమ్స్ పెరుగుతున్నాయని వాటి పట్ల ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఓటర్లను నమ్మించి మోసం చేసిన చంద్రబాబు

**ప్రజలను మభ్యపెడుతున్న కూటమి ప్రభుత్వం**

**పత్తికొండ ,మేజర్ న్యూస్ :** ప్రజాస్వామ్య దేశంలో దేవుళ్ళుగా భావించే ఓటర్లను చంద్రబాబు నాయుడు నమ్మించి మోసం చేశాడని ఈ దినాన్ని వెన్నుపోటు దినముగా పాటిస్తున్నామని మాజీ ఎమ్మెల్యే శ్రీ దేవమ్మ పేర్కొన్నారు బుధవారం స్థానిక పార్టీ కార్యాలయం నుండి నాలుగు స్తంభాల వరకు ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శ్రీ దేవమ్మ మాట్లాడుతూ ప్రభుత్వం ఇలాగే మొండివైఖరి అవలంబిస్తూ ప్రజలను మోసం చేస్తే వారికి అండగా ఉండి పోరాటాలు చేస్తామన్నారు. ఉచిత బస్సు, అమ్మఒడి రైతు భరోసా, విద్యార్థులకు ఫీజు రీయిమెంట్స్, నిరుద్యోగ భృతి ఎ క్కడ అని ప్రశ్నించారు ఎన్నికల ముందు అధికారం లోకి వచ్చిన వెంటనే పథకాలు అమలు చేస్తామని,అమలు చేయకుంటే చొక్కా పట్టుకొని అడగండని నారా లోకేష్ యువ గళం పాదయాత్రలో చెప్పారని. మీరు ఏమి అమలు చేశారో చెప్పాలని నిలదీశారు. ప్రజలకు ఎన్నికలు ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. వైఎస్ఆర్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చెరుకులపాడు ప్రదీప్ రెడ్డి, మాజీ ఎంపీపీ నాగరత్నమ్మ మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాలను వెంటనే అమలు చేయాలని. ప్రజల్ని మభ్యపెడుతూ ఇంతవరకు ఒక్క పథకం కూడా అమలు చేయలేదని తక్షణమే సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయాలన్నారు అనంతరం ఆర్డీవో భరత్ నాయక్‌కు వినతి పత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ నారాయణదాసు, సర్పంచ్ కొమ్ము దీపిక మండల కన్వీనర్ కారం నాగరాజు, వైసిపి నాయకులు సోమశేఖర్ ,బనగాని శ్రీనివాసులు, సర్పంచ్ రెహమాన్ , సర్పంచ్ చక్రాల శ్రీరాములు కోలంట్ల నాగరాజు, జయచంద్రారెడ్డి , గాంధీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# ప్రజా సంక్షేమాన్ని గాలికొదిలేసిన కూటమి ప్రభుత్వం

(మొదటి పేజి తరువాయి)

పార్టీ జెండాను చేతపట్టి మహిళలు, యువకులు సిఎం డౌన్ డౌన్..సూపర్‌సిక్స్ వెంటనే అమలు చేయాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కర్నూలు జిల్లాలో వెన్నుపోటు కార్యక్రమానికి నిర్వహించినట్లు తెలిపారు. రాష్ట్రంలో లోకేష్ రెడ్‌బుక్ పాలన కొనసాగిస్తూ ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలేశారన్నారు. సూపర్ సిక్స్ అంటూ మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చి 1.60కోట్ల అప్పు చేసి రాష్ట్రంలో ఏ ఒక్కరికి రూ.1000లు పథకం కింద డబ్బులు ఇవ్వలేదన్నారు. మహిళలకు రూ.1500లు, నిరుద్యోగులకు రూ.3వేలు, రైతులకు రూ.20వేలు, తల్లికి వందనం రూ.15వేలు ఇలా చెప్పుకుంటూ పోతే ఇష్టానుసారంగా హామీలిచ్చి గద్దెనెక్కిన చంద్రబాబు కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని, ప్రజలను నిట్ట నిలువునా ముంచేశారన్నారు. అభివృద్ధి పనులు చేపట్టేందుకు ఇప్పటివరకు ఒక్క పైసా నిధులను కూడా విడుదల చేయలేదన్నారు. గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన పథకాలను పేర్లు మార్చి, మరి కొన్నింటిని పూర్తిగా తీసేయడం తప్ప చేసిందే మీ లేదన్నారు. ప్రజలు ఇప్పటికే ఈ ప్రభుత్వ పట్ల విసుగు చెందుతున్నారని ఆరోపించారు. వాలంటరీ వ్యవస్థను, ఇంటి వద్దకే రేషన్ బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని రద్దు చేసి పేదలను ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా రెవెన్యూ అధికారి వెంకట నారాయణమ్మకు వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర నాయకులు మద్దూరు సుభాష్ చంద్ర బోస్, శశికళ, మైనార్టీ నాయకులు ఖాదర్ బాషా, కార్పొరేటర్లు, అనుబంధ విభాగాల అధ్యక్షులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# విజయవంతంగా వెన్నుపోటు దినోత్సవం

(మొదటి పేజి తరువాయి)

చేపట్టారని, అందుకే న్యాయం కోసం ప్రజల పక్షాన ప్రజల గొంతుకగా మారిన వైయస్సార్ పార్టీ నేతలు నేడు రాష్ట్ర వ్యాప్తంగా వెన్నుపోటు దినోత్సవాన్ని చేట్టడం జరిగిందన్నారు. మహిళలను, రైతులను, విద్యార్థులను, వ్యాపారులను, నిరుద్యోగులను, ఉద్యోగస్తులను మోసం చేయడమే సూపర్‌సిక్స్ పథకాలు అన్నారు. ఉచిత బస్సు, అన్నదాత సుఖీభవ ఊసే లేదన్నారు. రాష్ట్రంలో పేద ప్రజల పరిస్థితి దయనీయంగా ఉందని వారి పక్షాన నిలవాల్సిన కూటమి ప్రభుత్వం పట్టించుకున్న పాపానపోలేదన్నారు. ఎమ్మెల్సీ ఇసాక్‌బాషా మాట్లాడుతూ చంద్రబాబు ముఖ్యమంత్రిగా పీఠాన్ని వెన్నుపోటు ద్వారానే ఎక్కారని విమర్శించారు. దివంగత నేత ఎన్టీఆర్‌ను అవమానపరిచారని, ఆయన కుటుంబ సభ్యులకు రాజకీయాల్లో తగిన ప్రాధాన్యత కల్పించకుండా అడ్డుకున్నారన్నారు. వెన్నుపోటు నాయకుడు చంద్రబాబు అని ఎందుకు అనకూడదో చెప్పాలన్నారు. చంద్రబాబు అందలం ఎక్కక ముందు ఒక మాట



జాయింట్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

ఎక్కిన తరువాత ఒక మాట తననైజం అన్నారు. ప్రజల పక్షాన ప్రజల కోసం, ప్రజలతో ఉంటామని సిక్స్ పథకాను అమలు పరిచే వరకు తమ పోరాటాలను కొనసాగిస్తామన్నారు. ఈకార్యక్ర మంలో పీపీ నాగిరెడ్డి, మాబున్నీసా, గంగిశెట్టి శ్రీధర్, దాల్‌మిల్ అమీర్, సోమశేఖర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# వెన్నుపోటు గొడ్డలిపోటు అంటేనే గుర్తొచ్చే ఏకైక పార్టీ వైసీపీనే..!

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని, జెండాను స్థాపించిన శివకుమార్ అనే వ్యక్తి నుండి లాక్కొని వెన్నుపోటు పొడిచారు. సొంత బాబాయినే గుండెపోటు పేరుతో గొడ్డలి వేటు వేసి మరో వెన్నుపోటు పొడిచారు. వైఎస్ జగన్ కోసం కష్టపడిన తల్లిని చెల్లిని కూడా రోడ్డుపైకి తెచ్చి వెన్నుపోటు పొడిచారు. 2019ఎన్నికల్లో అమరావతినే రాజధాని అని గెలిచాక మూడు రాజధానులు అని వెన్నుపోటు పొడిచింది ఎవరు? ప్రతి యేటా జాబ్ క్యాలెండర్ ఇస్తామని చెప్పి ప్రజలకు వెన్నుపోటు పొడిచింది ఎవరు? అసలు వెన్నుపోటు, గొడ్డలిపోటు అంటేనే గుర్తొచ్చే ఏకైక పార్టీ భారత దేశంలో వైసీపీ పార్టీనే' అని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వరరెడ్డి మాజీ సీఎం జగన్ పై ఓ రేంజులో విరుచుకుపడ్డారు. బుధవారం ఆయన నివాసంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీవీ మాట్లాడుతూ కూటమి పాలన అధికారంలోకి వచ్చి ఏడాదిలో రాష్ట్రంలో అద్భుత పాలన కొనసాగుతుందన్నారు. గత ఐదు సంవత్సరాలుగా వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని విధ్వంసం చేసి సామాన్య ప్రజలకు ద్రోహం చేసిందని మండిపడ్డారు. అందుకు ప్రజలు ఆ పార్టీకి 151 సీట్ల నుంచి 11 సీట్లకు పరిమితమయ్యేలా ప్రజలు తీర్పును ఇచ్చి వైసీపీకి ప్రతిపక్ష హోదా కూడా లేకుండా చేశారని ఆయన ఎద్దేవా చేశారు. గత వైసీపీ ప్రభుత్వం మద్యం స్కాం ను చేసిందన్నారు. ఉద్యోగాలు ఇస్తామని చెప్పి యువభేరి అంటూ యువతకు వెన్నుపోటు పొడిచింది ఎవరో చెప్పాలన్నారు. ఆనాడు అన్న క్యాంటీన్ మూసివేసి పేదల కడుపు కొట్టిందన్నారు. సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లించి మరో వెన్నుపోటు పొడిచారని విమర్శించారు. ఈరోజు వెన్నుపోటు దినంగా వైసీపీ పార్టీ చేస్తున్న కార్యక్రమాలు చూస్తుంటే హాస్యాస్పదంగా ఉందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మెగా డీఎస్సీ నోటిఫికేషన్, దీపం 2 గ్యాస్ సిలిండర్లు, రూ.4వేలకు పెన్షన్ పెంపు, అన్న క్యాంటీన్లు పునః ప్రారంభం, బీసీ రుణాలు, చేనేతలకు 2 యూనిట్లు ఉచిత కరెంట్, టెక్స్ టైల్ పార్క్, వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి ప్రారంభం వంటి అనేక కార్యక్రమాలతో కూటమి ప్రభుత్వం ప్రజా పాలన కొనసాగుతోందని ఎమ్మెల్యే బీవీ స్పష్టం చేశారు. వైసీపీ పార్టీ ఎన్ని డ్రామాలు ఆడినా ప్రజలు నమ్మేస్థితిలో లేరన్నారు. ఈ సమావేశంలో టౌన్ బ్యాంకు, మార్కెట్ యార్డ్ చైర్మన్ లు ఉరుకుందయ్య శెట్టి, మల్లయ్య, పార్టీ నాయకులు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

**స్పెషల్ గ్రేడ్ మున్సిపాలిటీగా తీసుకొచ్చాం :** తన తండ్రి మాజీ మంత్రి బి.వి మోహన్ రెడ్డి ఎమ్మిగనూరు మున్సిపాలిటీ గ్రేడ్ వన్ స్థాయికి తీసుకొచ్చారని, తాను స్పెషల్ గ్రేడ్ మున్సిపాలిటీ తీసుకురావడం జరిగిందని ఎమ్మెల్యే బీవీ తెలిపారు. పట్టణ అభివృద్ధి ఇక పరుగులు పెడుతుందన్నారు. 24 గంటలపాటు ప్రజలకు తాగునీరు అందిస్తామని తెలిపారు. అంతేకాకుండా ఎమ్మిగనూరు టు కర్నూలు నేషనల్ హైవే, ఔటర్ రింగ్ రోడ్డు బైపాస్, బళ్లారి మీదుగా ఎమ్మిగనూరు రైల్వే లైన్ ఏర్పాటుకు కేంద్రమంత్రి నితిన్ గట్కారికు లేఖను అందజేస్తున్నట్లు ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి స్పష్టం చేశారు.

# బక్రీద్ పండుగలో అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు



**గోనెగండ్ల, మేజర్ న్యూస్:** బక్రీద్ పండుగను ముస్లింలు మతసామరస్యంతో ప్రశాంతంగా జరుపుకోవాలని అలా కాకుండా మత ద్వేశాలను రెచ్చకొట్టే విధంగాఅల్లరి మూకలు అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు తీసు కుంటామని ఎమ్మిగనూరు డివిజన్ డీఎస్పీ ఉపేంద్రబాబు,సీఐ విజయభాస్కర్ అన్నారు. బుధవారం మండల కేంద్రమైన గోనె గండ్లలోని పోలీస్ స్టేషన్ ప్రాంగణం నందు హిందు, ముస్లిం పెద్దలతో సమావేశం ఏర్పాటు చేశారు.డీఎస్పీ ఉపేంద్రబాబు మాట్లాడుతూ ఈనెల 7న బక్రీద్ను ముస్లింలు ప్రశాంతంగా జరుపుకోవాలని కోరారు. సామాజిక మాధ్యమాలలో కుల, మతాలను రెచ్చగొట్టె సమాచారం పంపరాదని అలా పంపిని వారి పై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. పండుగనుప్రశాంతంగా జర పుకునేందుకు అన్ని మతాల వారు సహకరించాలని కోరారు. మండలంలోని పలు గ్రామాల హిందు, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

జడ్‌పి ఉద్యోగుల

# బదిలీ ఉత్తర్వులు విడుదల

**కర్నూలు ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** కర్నూలు జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయం పరిధిలోని వివిధ కార్యాలయాల్లో పనిచేయుచూ ఒకే స్టేషన్‌లో ఐదేళ్లు పూర్తి చేసుకున్న ఉద్యోగులకు మరియు 5సం॥లు పూర్తి కానున్నను బదిలీ కొరకు అభ్యర్ధన దరఖాస్తు చేసుకున్న ఉద్యోగులకు 1-6-2025న జిల్లా ప్రజా పరిషత్ అధ్యక్షులు ఎర్రబోతుల పాపిరెడ్డి కౌన్సిలింగ్ నిర్వహించి 64మందిని బదిలీ చేయడం జరిగింది. వీటికి సంబంధించిన ఉత్తర్వులు కుడా ముఖ్య కార్య నిర్వహణ అధికారి బుధవారం విడుదల చేశారు.

# నగరంలో 2.8 లక్షల మందికీ యోగా శిక్షణ



యోగా చేస్తున్న అదనపు కమీషనర్ ఆర్జీవి కృష్ణ

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్ :** నగరంలోని 137సచివాలయాల పరిధిల్లో2,38,192మంది పౌరులకు, మూడు విడతల్లో ఉచిత యోగా శిక్షణ ఇస్తున్నట్లు నగరపాలక అదనపు కమీషనర్ ఆర్‌జివి కృష్ణ తెలిపారు. బుధవారం బిర్లా కాంపౌండ్‌లోని ఖానా ఖజానా వద్ద అదనపు కమీషనర్ స్ట్రీట్ యోగాలో పాల్గొని ఆసనాలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న యోగాంధ్ర మాసోత్సవ కార్యక్రమాలను నగరంలో పకడ్బందీగా నిర్వహిస్తున్నామని తెలిపారు. నగరంలో 2,19,377లక్షల మందిని యోగా యాప్‌లో నమోదు చేసి ఉచిత శిక్షణ ఇవ్వాలని ఆదేశించగా ఆ సంఖ్యకు దాటి 2,38,192మంది యోగా ఉచిత శిక్షణకు నమోదు చేసుకున్నట్లు వెల్లడించారు. వారందరికి ఆయా సచివాలయాల పరిధిలో కార్యదర్శుల ద్వారా మూడురోజుల పాటు శిక్షణ ఇస్తున్నామని, తొలి దశ ప్రక్రియ ఇప్పటికే జరుగుతుందని చెప్పారు. వారంలోగా 2.38లక్షల మందికి శిక్షణ పూర్తి చేస్తామన్నారు. అలాగే యోగా యాప్‌లో నమోదు చేసుకున్న వారంతా ఈ నెల 21న నగరంలో నిర్వహించనున్న మెగా యోగా డే కార్యక్రమంలో పాల్గొనాలని అదనపు కమీషనర్ కోరారు. అనంతరం లక్ష్మీపురం, ముజఫర్ నగర్ ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను అదనపు కమీషనర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాజరు పట్టిక పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఆయా ప్రాంతాల్లో మెరుగైన పారిశుద్ధ్యం అందించేందుకు కృషి చేయాలని ఫిర్యాదులు రానీయకుండ ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మేనేజర్ చిన్నరాముడు, యోగా సంఘం రాష్ట్ర కార్యదర్శి అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

# ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయాలి



మాట్లాడుతున్న ఏఐవైఎఫ్ నాయకులు

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ శాఖలో వివిధ కేటగిరిలో 10వేలకుపైగా ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని వాటిని వెంటనే భర్తీ చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె శ్రీనివాసులు ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం సిఆర్ భవన్‌లో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తి పంపిణీ సరఫరా సంస్థలో దాదాపు 10వేలకుపైగా ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని దీంతో ప్రస్తుతం విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ఉద్యోగస్తులపై పనిభారం పడడంతో వారు తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారన్నారు. అలాగే ప్రతి ఏడాది డిగ్రీ పట్టభద్రులైన నిరుద్యోగులు ఉద్యోగాల కోసం చాలా ఏళ్లుగా ఎదురు చూస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వం, విద్యుత్ శాఖ స్పందించి విద్యుత్ శాఖలో ఖాళీ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేస్తే ప్రస్తుతం ఉన్న ఉద్యోగులకు పనిభారం తగ్గడమే కాకుండ నూతనంగా ఉద్యోగాల కోసం ఎదురుచూసే నిరుద్యోగులకి ఉద్యోగ అవకాశాలు దొరుకుతా యన్నారు. ఇప్పటివరకు డిఎస్‌సి నోటిఫికేషన్ తప్ప ఎలాంటి నోటిఫికేషన్లు ఇవ్వలేదని ఇప్పటికైనా ప్రజాగ్రహానికి గురి కాకముందే విద్యుత్ శాఖలో పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయాలని లేనిపక్షంలో ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఏఐవైఎఫ్ నగర కార్యదర్శి బీసన్న, నగర నాయకులు శ్రీకాంత్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# 13న మండల సర్వసభ్య సమావేశం

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన ఓర్వకల్లులో స్థానిక ఎంపిడిఓ కార్యాలయం నందు ఈ నెల 13న మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ శ్రీనివాసులు బుధవారం తెలిపారు. ఎంపిపి తిప్పన్న ఆద్వర్యంలో ఎంపిడిఓ కార్యాలయం నందు మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఈ మండల సర్వసభ్య సమావేశానికి సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ప్రజాప్రతినిధులు తప్పక హాజరు కావాలని ఎంపిడిఓ తెలిపారు.

# సంవత్సరం కాలంలోనే కూటమి ప్రభుత్వం పట్ల నిరసన తెలుపుతున్న ప్రజలు



ర్యాలీ చేస్తున్న వైసీపీ నాయకులు

**ఉయ్యాలవాడ, మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడవక ముందే ప్రజల్లో విశ్వాసం కోల్పోయి ందని వైసీపీ మండల కన్వీనర్ బుడ్డా చంద్రమోహన్‌రెడ్డి పేర్కొన్నారు. పార్టీ ఆదేశాల మేరకు నిరసన, వెన్నుపోటు కార్యక్రమాల్లో భాగంగా బుధవారం పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి మోటార్ సైకిల్ ర్యాలీని నిర్వహించి ఆళ్ళగడ్డలో జరిగే నిరసన కార్యక్రమానికి తరలి వెళ్ళారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ ఎప్పుడు ఎన్నికలు వచ్చినా వైఎస్ఆర్ పార్టీ విజయవాన్ని ఎవరై ఆపలేరని అన్నారు. తమకు అధికారాన్ని వెండి పల్లెంలో పెట్టి ప్రజలు అప్పగిస్తారని అన్నారు. మండల ఆహార సలహా సంఘం మాజీ సభ్యులు పోచా రాధాకృష్ణారెడ్డి, ముసాని శివానందరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయం పై జిల్లాస్థాయి శిక్షణ



శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు

**కర్నూలు నగరం, మేజర్ న్యూస్ :** ప్రకృతి వ్యవసాయం పై జిల్లా స్థాయి శిక్షణ కార్యక్రమం జిల్లా వ్యవసాయ అధికారిణి పివిఎల్ వరలక్ష్మి, డిపిఎం చంద్రశేఖర్, సీనియర్ కన్సల్టెంట్ లక్ష్మయ్య ఆద్వర్యంలో బు. దవారం కలెక్టరేట్ కార్యాలయం డిఏఓ కాన్ఫరెన్స్ హాల్‌లో ఏడిఏ, ఏఓ, హెచ్‌ఓ, ఏపిసిఎన్ఎఫ్ సిబ్బందికి నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా భాగస్వామ్యం మరియు వివిధ శాఖల సమన్వయంతో ప్రకృతి వ్యవసాయాన్ని విస్తరింప చేయాలన్నారు. ప్రకృతిలోని సహజ వనరుల ఆధారంగా సాగు చేసే విధానమైన ఏపి కమ్యూనిటీ నేచురల్ ఫార్మింగ్(ఏపిసిఎన్ఎఫ్)పై లోతైన అవగాహన కల్పించడమే ఈ శిక్షణ ఉద్దేశ్యం. డివిజన్ స్థాయిలో తదుపరి శిక్షణ అందించడానికి ట్రైనీలకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపిసిఎన్ఎఫ్, వ్యవసాయ, ఉద్యాన శాఖ ప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని దిశానిర్దేశం చేశారు.

# హరిత హితమే.. అత్యుత్తమ సేవ

## – పర్యావరణ వేత్త యాంగటీశ్వర్



విద్యార్థులకు భోదన చేస్తున్న యగంటీశ్వర్

**కర్నూలు టౌన్, మేజర్‌న్యూస్ :** పర్యావరణ పరిరక్షణలో పచ్చదనాన్ని పెంపొందించడం అత్యుత్తమ సేవా మార్గమని పర్యావరణవేత్త యాగంటీశ్వర్ అన్నారు. జిల్లా కేంద్ర గ్రంథాలయంలో జరుగుతున్న వేసవి శిక్షణ శిబిరంలో ఆయన పర్యావరణ పరిరక్షణపై మాట, పద్యం రూపంలో పిల్లలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమిపై ఉండే 17లక్షలకు పైగా జీవజాతులలో మనిషి ఒక జాతి అని ప్రతి జీవి జీవించడానికి అవసరమైన ఆహారం, గాలి, నీరు, పచ్చని మొక్కల నుండి లభిస్తున్నాయన్నారు. మొక్కలను నాటి పచ్చదనాన్ని పెంపొందించడం ద్వారా మనిషితో పాటు సకల జీవులకు సేవ చేసినట్లని తెలిపారు. అందుకే పచ్చదనాన్ని పెంచడం అత్యుత్తమ సేవా మార్గమని బాల్యం నుండే మొక్కలు నాటడం పర్యావరణాన్ని పరిరక్షించుకోవడం అలవరచుకోవాలన్నారు. డిప్యూటీ లైబ్రేరియన్ పెద్దక్క అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ప్రకాష్ శిక్షణలో స్వచ్ఛంధంగా పాల్గొన్న శిక్షకులను అభినందించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ లైబ్రేరియన్ గోవిందరెడ్డి, సిబ్బంది చంద్రమ్మ, ఈశ్వరమ్మ, ఉమా తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత డయాబెటిక్ రెటినోపతి స్క్రీనింగ్ శిబిరం



కంటి రెటినోపతి స్క్రినింగ్ టెస్టు చేస్తున్న డాక్టర్ ఎస్‌సి లక్ష్మయ్య

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :** బండి ఆత్మకూరు మండలం ఎర్రగుంట్ల గ్రామంలో ఉచిత డయాబెటిక్ రెటినోపతి స్క్రినింగ్ శిబిరం నిర్వహించినట్లు ప్రముఖ నేత్ర వైద్యుడు డాక్టర్ లక్ష్మయ్య తెలిపారు. బుధవారం నంద్యాల డాక్టర్ ఎన్ పెద్దస్వామి శెట్టి,సుభద్రాదేవి పబ్లిక్ చారిటబుల్ సోసైటీ సహకారంతో చలవాది కృష్ణమూర్తి, స్వరాజ్యలక్ష్మి, ఆర్ కృష్ణమూర్తి, ప్రమీలదేవిల సౌజన్యంతో నేత్ర వైద్యుడు డాక్టర్ ఎన్‌సీ లక్ష్మయ్య ఆధ్వర్యంలో ఉచిత డయాబెటిక్ రెటినోపతి స్క్రినింగ్ శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రామకృష్ణా కళాశాల అధినేత రామకృష్ణారెడ్డి హాజరయ్యారు. ఎర్రగుంట్ల గ్రామంలోని అన్ని కుటుంబాలను, గ్రామ యువత సర్వే చేసి అధిక రక్తపోటు, చక్కెర వ్యాధిగ్రస్తులను నమోదు చేశారు. శిబిరంలో పాల్గొన్న రోగులకు రక్తపోటు, షుగర్ పరీక్షలు నిర్వహించి స్క్రినింగ్ చేసి రెటినాను ఫోటో తీసి రోగుల పంపడం జరిగింది. రెటినాలో మార్పు ఉండి లేజర్ చికిత్స అవసరమైన వారికి గుర్తించి నంద్యాలలోని స్వామి నేత్రాలయంకు రెఫర్ చేశారు. ఈ కార్యక్రమంలో రాంప్రసాద్, సుంకిరెడ్డి, మధు, కృష్ణారెడ్డి, భాస్కర్‌రెడ్డి, తిమ్మారెడ్డి, రాంభూపాల్‌రెడ్డి, కృష్ణారెడ్డిస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# క్షయ నివారణ పై అవగాహన



పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య శిబ్బంది

**దేవనకొండ మేజర్ న్యూస్ :** టిబి ముక్తా భారత్ వంద రోజుల కార్యక్రమంలో బాగంగా బుదవారం మండల ఫరిదదిలోని పి కోటకొండ గ్రామంలో వైధ్యాధికారి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో టిబి నిర్ధారణ కొరకు గళ్ల పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలకు రెండు వారాలకు మించి దగ్గు,జ్వరం, ఉన్నవాళ్లు వెంటనే స్థానిక ప్రభుత్వాసుపత్రిలో పరీక్షలు చేయించుకోవాలన్నారు. అలాగే గళ్లలో తెమడ,రక్తం పడటం ఛాతిలో నొప్పి,ఆయాసము,శ్వాస ఆడకపోవడం,బరువు తగ్గడం,ఆకలి మందగించడంతో పాటు శరీరంలో ఇతర భాగాలలో వాపు కణితలు ఉన్న మరియు 60 సంవత్సరములు పైబడిన వారికి ధీర్ఘకాలిక జబ్బులు కాన్సర్,హెచ్ఐవి రోగులకు,షుగర్,బిపి పేషెంట్లకు మరియు పొగ,ఆల్కాహాల్ తాగే వారికి పోషకాహార లోపం ఉన్న వారికి వ్యాధి నిర్ధారణ కొరకు ల్యాబ్‌కు పంపించడం జరుగుతుందని కాబట్టి ప్రజలు వాటిపై నిర్లక్ష్యం వహించకుండా చికిత్సలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది రంగస్వామి,వీరన్న,మద్దిలేటి,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో తమ పండుగలు జరుపుకోవాలి

## – రాష్ట్ర యువ నాయకుడు ఫయాజ్

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** మత సామరస్యానికి, శాంతిభద్రతలకు నిలయమైన నంద్యాలలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో తమ పండుగలు జరుపుకోవాలని టీడీపీ రాష్ట్ర యువ నాయకుడు ఎన్ఎండీ ఫయాజ్ అన్నారు. బుధవారం నంద్యాల పట్టణంలోని స్థానిక ఎన్‌టీఆర్ ఫంక్షన్ హాల్‌లో నంద్యాల కోఆర్డినేటర్ కమిటి సమావేశం ఉమ్మడి కర్నూలు జిల్లా మైనార్టీల సంక్షేమ శాఖ అధికారిణి సబిహా పర్వీన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా టీడీపీ రాష్ట్ర యువనాయకుడు ఫయాజ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత సామరస్యానికి, శాంతి భద్రతలకు నిలయమైన నంద్యాలలో ప్రశాంతమైన వాతావరణంతో పాటు వ్యాపార రంగంలో రాష్ట్రంలోనే దూసుకుపోతుందని అన్నారు. అటువంటి నంద్యాల ప్రజలు తమ పండుగలను ప్రశాంత వాతావరణంలో పరస్పరం ప్రేమ సోదర భావంతో ఒకరినొకరు సహకరించుకుంటూ జరుపుకోవాలని అన్నారు. యావత్ ముస్లిం సమాజానికి బక్రీద్ పండుగ రెండవ అతిపెద్ద పండుగ అని అన్నారు. అటువంటి బక్రీద్ పండుగను ఈద్ నమాజ్‌తో సంతోషంగా జరుపుకోవాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి కట్టుబడి ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని ఇమాముల సంఘం అధ్యక్షుడు మౌలానా అంజద్‌బాష సిద్ధికి, నంద్యాల జిల్లా వక్ఫ్ బోర్డు ఆఫీసర్ ఇమ్రాన్, మజ్జీద్ ఇమాములు, ముస్లిం, హిందూ సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఫయాజ్

సూర్య



# అభివృద్ధిని అడ్డుకోవడమే కూటమి పాలన..

- మాజీ ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్
- అటు బాబు..ఇటు కోట్ల ఇద్దరిది వెన్నుపోటు పాలనే..
- కార్యకర్తలు ధైర్యంగా ఉండండి..రాబోయేది వైసీపీ ప్రభుత్వమే..
- క్యాడర్ కు బుగ్గన భరోసా..
- భారీ ఎత్తున వెన్నుపోటు ర్యాలీ..






**డోన్ రూరల్ మేజర్ న్యూస్ :** డోన్ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని అడ్డుకోవడమే ఏడాదిగా ఎమ్మెల్యే కోట్ల సాగిస్తున్న పాలన అని మాజీ ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ అన్నారు. అటు కూటమి ప్రభుత్వంలో,ఇటు నియోజకవరం లోని పాలన వైఫల్యాలను తనదైన శైలిలో తూర్పారబట్టారు బుగ్గన.అధికారం కోల్పోయిన సరిగ్గా ఏడాది కే డోన్ లో వైసీపీ శ్రేణులు నూతన ఉత్సహంతో కదం తొక్కారు.ఎన్నికల వేళ నిర్వహించే ర్యాలీలను తలపించేలా భారీ ప్రదర్శననే నిర్వహించారు. వైసీపీ శ్రేణులు.కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు,అరాచక పాలన లపై నిరసనగా వైసీపీ అధ్యక్షుడు జగన్ పిలుపు మేరకు చేపట్టిన వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని ఆర్థిక శాఖ మాజీ మంత్రి బుగ్గన రాజేంద్ర నాథ్ ఆధ్వర్యంలో బుధవారం డోన్ లో పెద్ద ఎత్తున చేపట్టారు. వేలసంఖ్యలో హాజరైన వైసీపీ నాయకులు, కార్యకర్తలు స్థానిక వైసీపీ కార్యాలయం నుంచి పాతబస్టాండ్ వరకు బుగ్గన వెంట నడిచి భారీ ర్యాలీ తీశారు.అనంతరం పాత బస్టాండ్ లో నిర్వహించిన బహిరంగ సభలో మాజీ ఆర్థిక మంత్రి బుగ్గన మాట్లాడుతూ అలవికాని హామీలతో అధికారం లోకి వచ్చిన చంద్రబాబు హామీలను గాలి కొదిలేసి అరాచక పాలన చేస్తున్నాడని దుయ్యబట్టారు. అప్పులపై పూటకో లెక్కలు చెబుతూ ఏడాదిలోనే లక్ష యాభై వేలకోట్ల రూపాయలు కూటమి ప్రభుత్వం అప్పు చేసిందని తెలిపారు. అదే విదంగా డోన్ లో తమ హయాంలో జరిగిన అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు చేసుకుంటూ తామే చేసినట్టు వ్యవహరిస్తున్న టీడీపీ నాయకులు పక్కింటి పిల్లాడిని ముద్దులాడే రకం అన్నారు.తమ హయాంలో మంజూరైన ఎస్సీ బాలుర గురుకులం, అగ్రికల్చర్,హార్టికల్చర్ కలశాలలను ఎందుకు రద్దు చేసారో ఎమ్మెల్యే కోట్ల చెప్పాలన్నారు.ప్రభుత్వ ఆస్తులను కాపాడలేని అధికారుల పై కూడా రాబోయే రోజుల్లో చట్టపరమైన చర్యలు తప్పవన్నారు.పదహైదు ఏళ్లుగా మూతపడ్డ పాణ్యం సిమెంట్ ఫాక్టరీ ని తాము తెరిపిస్తే టీడీపీ నాయకుల స్వార్థ రాజకీయాల కోసం తాళాలు వేశారని ఆరోపించారు.డోన్ లో రైల్వే అండర్ పాస్ పనులు ఎందుకు ఆపాల్సి వచ్చిందో చెప్పాలని డిమాండ్ చేశారు.ఎమ్ ఎస్ ఎం ఈ పార్క్ తమ హయాం లోనే వచ్చిందని గుర్తు చేశారు బుగ్గన. వైసీపీ కార్యకర్తలు అందరూ ధైర్యంగా ఉండాలని రాబోయేది వైసీపీ ప్రభుత్వమేనని క్యాడర్ కు భరోసా కల్పించారు. ఈ సారి మాత్రం వైసీపీ కార్యకర్తలే నాయకులుగా పాలన ఉంటుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ రాష్ట్ర మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు,డోన్ ,బేతంచెర్ల ఎంపీపీ లు రాజశేఖర్ రెడ్డి,బుగ్గన నాగభూషణం రెడ్డి,డోన్ మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్,వైస్ చైర్మన్ జాకీర్ హుస్సేన్,మల్లెమ్ పల్లె రామచంద్రుడు, మెట్టు వెంకటేశ్వర రెడ్డి,పోస్ట్ ప్రసాద్,ఆర్.ఈ రాజవర్ధన్,కురుకుందు హరి,కౌన్సిలర్ టి.ఈ దినేష్ గౌడ్,చంద్రు,క్వాలిటీ అబ్దుల్లా,బుగ్గన జయ చంద్ర రెడ్డి ,మహేంద్ర నాయుడు,చలం వంశీ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు.. అధికారంలోకి వచ్చాక మరిచారు..!

– మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి



తహశీల్దార్‌కు వినతిపత్రం అందచేస్తున్న మాజీ ఎమ్మెల్యే కాటసాని

**కల్లూరు, మేజర్‌న్యూస్ :** గత అసెంబ్లీ ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చిన టిడిపి కూటమి..అధికారంలోకి వచ్చాక అన్నింటినీ మర్చిపోయిందని.. వెంటనే ఇచ్చిన హామీలను నెరవేర్చాలని మాజీ ఎమ్మెల్యే, వైసిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్‌రెడ్డి అన్నారు. వైసిపి ఆధ్వర్యలలో బుధవారం వెన్నుపోటు దినోత్సవం కార్యక్రమంలో వేలాదిగా ప్రజలు, వైసిపి కార్యకర్తలు పాల్గొని తమ నిరసన తెలిపారు. కాటసాని ఇంటి దగ్గర నుండి ర్యాలీగా కల్లూరు తహశీల్దార్ కార్యాలయం వరకు వెళ్లి తహశీల్దార్ ఆంజనేయులుకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా కాటసాని రాంభూపాల్‌రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తవుతున్నా ఎన్నికల్లో ఆర్భాటంగా ప్రకటించిన సూపర్స్ సిక్స్ హామీలతో పాటు 143వాగ్దానాల్లో ఏ ఒక్కటీ అమలు చేయలేదన్నారు. అలా కూటమి ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు వెన్నుపోటు పొడిచిందన్నారు. టిడిపి కూటమి ప్రభుత్వ తీరుతో రాష్ట్రంలో అన్ని రంగాలు నిర్వీర్యమయ్యాయని దీంతో పిల్లలు, విద్యార్థులు, నిరుద్యోగులు, మహిళలు, రైతులు ప్రతిఒక్కరు ఇబ్బంది ఎదుర్కొంటున్నారన్నారు. తొలి ఏడాదిలోనే ఏకంగా రూ.15వేల కోట్ల కరెంటు బిల్లుల షాక్, ఒక్కటంటే ఒక్క పథకం అమలు చేయకపోయినా ఏడాది కాలంలో దాదాపు రూ.1.50లక్షల కోట్లు అప్పు చేశారన్నారు. మరోవైపు యధేచ్ఛగా రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేయడంతో శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించాయన్నారు. మహిళలు, బాలికలు, దళితులకు రక్షణ కరువైందన్నారు. వీటన్నింటిపై ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసేలా, కూటమి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా వెన్నుపోటు దినం నిర్వహిస్తున్నామన్నారు. అందులో బాగంగా ప్రజాస్వామ్య బద్ధంగా శాంతియుతంగా ర్యాలీలు నిర్వహించి ఎక్కడికక్కడ ఉన్నతాధికారులకు వినతిపత్రాలు అందచేస్తున్నట్లు కాటసాని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ రామయ్య, వైసిపి కార్పొరేటర్లు, పాణ్యం నియోజకవర్గంలోని కల్లూరు, ఓర్వకల్లు, పాణ్యం, గడివేముల మండలాల నాయకులు, కార్యకర్తలు, జడ్‌పిటిసిలు, ఎంపిటిసిలు, ఎంపిలు, సర్పంచ్‌లు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆదోనిలో కూటమి వైఫల్యాల పై పోరాటాలకు వైసీపీ సిద్ధం


- ఆదోనిలో ఎటుచూసినా దోపిడీలు, అరాచకాలు పెరిగిపోయాయి
- వెన్నుపోటు దినోత్సవ ర్యాలీలో మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి
- ర్యాలీకి భారీగా తరలివచ్చిన వైసీపీ శ్రేణులు



**ఆదోని టౌన్, మేజర్ న్యూస్ :** గత ఎన్నికల్లో ఎన్నో హామీలు ఇచ్చి అబద్ధపు ప్రచారాలతో మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చారు. కూటమి ప్రభుత్వం వచ్చి ఏడాది పూర్తయినా ఇప్పటివరకు ఒక్క హామీని కూడా నెరవేర్చలేకపోయింది. ఇసుక మాఫియా, గరుసు మాఫియా, కోడిగుడ్ల మాఫియా, మద్యం మాఫియా, బియ్యం మాఫియా, క్రికెట్ బెట్టింగులు, పేకాట క్లబ్బులు ఇలా ఆదోనిలో ఎటు చూసినా దోపిడీలు, అరాచకాలు పెరిగిపోయాయని ఇచ్చిన హామీలు నెరవేర్చేవరకూ కూటమి ప్రభుత్వ వైఫల్యాలపై పోరాటాలకు వైసీపీ పార్టీ సిద్ధంగా ఉంది' అని మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి స్పష్టం చేశారు. వైయస్సార్ కాంగ్రెస్ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు బుధవారం ఆదోనిలో వెన్నుపోటు దినోత్సవం భారీ ర్యాలీ జరిగింది. మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ ర్యాలీలో నియోజకవర్గానికి సంబంధించిన వైసీపీ నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు. స్థానిక వైసీపీ కార్యాలయం నుంచి భీమాస్ సర్కిల్ మీదుగా సబ్ కలెక్టర్ కార్యాలయం వద్దకు ర్యాలీగా చేరుకుని అధికారులకు ప్రజల సమస్యలపై మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి, ఎమ్మెల్సీ డాక్టర్ మధుసూదన్ లు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలు కూటమి ప్రభుత్వం పూర్తిగా నీరుగార్చిందన్నారు. మొన్న జరిగిన ఎన్నికల్లో మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చి, తీరా అధికారంలోకి రాగానే ప్రజలకు ఇచ్చిన హామీలన్నిటికీ వెన్నుపోటు పొడిచారని మండిపడ్డారు. ఆనాడు చంద్రబాబు ఇస్తానన్న సూపర్ సిక్స్ పథకాలు ఏమయ్యాయి అంటూ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రధానంగా కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది అయినప్పటికీ తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు, యువతకు నిరుద్యోగ భృతిలాంటి హామీలు నెరవేర్చకుండా కూటమి ప్రభుత్వం ప్రజలను నిండా మోసం చేసిందని విమర్శించారు. వైసీపీ పాలనలో వాలంటీర్ల వ్యవస్థను ఏర్పాటు చేసి ప్రజల వద్దకే సుపరిపాలన అందించిన సంగతిని వారు గుర్తు చేశారు. అమ్మ ఒడి, విద్యా దీవెన, వసతి దీవెన, రైతు భరోసా, చేయూతలాంటి సంక్షేమ పథకాలతో పాటు ఆదోనిలో మెడికల్ కాలేజీ, ప్రభుత్వ డిగ్రీ కాలేజీ, పాలటెక్నిక్ కాలేజీ, బైపాస్ రోడ్డు వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు కూడా చేసి చూపించామని వెల్లడించారు. మేము మొదటినుంచి చెబుతూనే ఉన్నాం. ఊరుగాని ఊరు వేరే ప్రాంతం కొత్త వ్యక్తిని నమ్మొద్దు అని ప్రజలకు తెలియజేశాం. అయినా ప్రజలు బీజేపీ పార్టీ ఎమ్మెల్యేనే గెలిపించారు. వైసీపీ పాలన బాగుందో ప్రస్తుతం కూటమి పార్టీ పాలన బాగుందో ప్రజలకు ఇప్పుడు బాగా అర్థమయ్యిందన్నారు. వైసీపీ కార్యకర్తలు ఎవ్వరూ భయపడాల్సిన అవసరం లేదన్నారు. రానున్న రోజుల్లో కూటమి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక పాలనపై పోరాటాలకు సిద్ధం కావాలని క్యాడర్ కు మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసీపీ శ్రేణులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## సంక్షేమ పథకాల పేరుతో కూటమి ప్రభుత్వం మోసం చేసింది– శిల్పా

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** సంక్షేమ పథకాల పేరుతో అధికారంలో వచ్చిన కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేయకుండా రాష్ట్ర ప్రజలకు వెన్నుపోటు పొడిచిందని శ్రీశైలం నియోజకవర్గం మాజి ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి అన్నారు. బుధవారం వెన్నుపోటు దినోత్సవాన్ని పురస్కరించుకొని శిల్పా చక్రపాణి రెడ్డి వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలతో కలిసి వైసిపి కార్యాలయం నుంచి గౌడు సెంటర్, పాతబస్టాండ్ మీదుగా తహశీల్దార్ కార్యాలయం వరకు వెన్నుపోటు దినోత్సవ ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీకి పెద్ద ఎత్తున వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు. తహశీల్దార్ కార్యాలయంలో మాజి ఎమ్మెల్యే శిల్పా, భువనేశ్వర రెడ్డిలు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా శిల్పా మాట్లాడుతూ సంక్షేమ పథకాలను ఆశగా చూపి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందన్నారు. అధికారంలోకి వచ్చిన ఏడాది అవుతున్న ప్రజలకు ఏమి చేసిందేమి లేదని, గొప్పలు చెప్పుకోవడం తప్పా ఎలాంటి అభివృద్ధి గాని, సంక్షేమ పథకాలు కాని అమలు చేయలేదని విమర్శించారు. ప్రజా సంక్షేమాన్ని గాలికొదిలేస్తే పతనం తప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు, మహిళలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి

# వెన్నుపోటుకు కేరాఫ్ అడ్రస్ జగన్‌రెడ్డి

- ఆస్తి కోసం తల్లికి, చెల్లికి వెన్నుపోటు..బాబాయికి గొడ్డలి పోటు
- పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి

**కల్లూరు, మేజర్‌న్యూస్ :** వెన్నుపోటుకు కేరాఫ్ అడ్రస్ పేటెంట్ రైట్ ఉన్న ఒకే ఒక వ్యక్తి జగన్‌మోహన్‌రెడ్డి అని పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరి తరెడ్డి అన్నారు. బుధవారం కల్లూరు చెన్నమ్మ సర్కిల్‌లో టిడిపి శ్రేణుల తో కలిసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి మాట్లాడుతూ వెన్నుపోటు అంటే జగన్‌రెడ్డికి అన్ని హక్కులు ఉన్నాయని ఎందుకంటే ఆస్తి కోసం తల్లి, చెల్లిని కోర్టుకు ఈడ్చి వెన్నుపో టు పొడవడం, సొంత బిడ్డలా చూసుకున్న బాబాయ్‌కి గొడ్డలిపోటుతో వెన్నుపోటు పొడవడం, తన స్వార్ధం కోసం తనను నమ్ముకున్న వాళ్లని, అధికారులను జైలుకు పంపేలా అవినీతితో వెన్నుపోటు పొడవడం, అధికారం కోసం నిరుద్యోగులకు మెగా డిఎస్‌సి అంటూ వెన్నుపోటు పొడవడం, మద్యపాన నిషేదం అంటూ మహిళలకు వెన్నుపోటు పొడిచి మద్యం ద్వారా వేల కోట్లు అవినీతి


టిడిపి నాయకులతో కలిసి నిరసనలో పాల్గొన్న ఎమ్మెల్యే గౌరు చరిత

చెయ్యడం ఇలా ఒకటేమిటి నమ్మ కున్న నాయకులు, కుటుంబ సభ్యులను, అధికారులను అందరిని వె న్నుపోటు పొడిచారన్నారు. నేడు ప్రజా పాలనను ఎదుర్కొనలేక వెన్ను పోటు అంటూ వెన్నుపోటు బ్రాండ్ అంబాసిడర్ డ్రామా చేయడం చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని ఎద్దేవ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు, టిటిడి బోర్డు మెంబర్ మల్లెల రాజశేఖర్, నియోజకవర్గ యువ నాయకులు గౌరు జనార్ధన్‌రెడ్డి, కల్లూరు అర్బన్ నాయకులు, కార్యకర్తలు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# వెన్నుపోటు అనే పదానికి అసలైన పేటెంట్ జగన్‌రెడ్డి

- కుడా ఛైర్మెన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు


మాట్లాడుతున్న కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు

**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** రాష్ట్రంలో వెన్నుపోటు అనే పదానికి అసలైన పేటెంట్ జగన్‌రెడ్డి, వైసిపి పార్టీ మాత్రమేనని కుడా చైర్మన్, తెదేపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం సోమిశెట్టి నివాసం నందు ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వెన్నుపోటుకు బ్రాండ్ అంబాసిడర్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. విజనరీకి రాష్ట ప్రజలు స్వాగతం పలికిన సుదినం జూన్ 4 అన్నారు. గత ఐదేళ్లలో రాష్ట్రంలో విధ్వంసం జరిగిందన్నారు. రాజధానిని నిర్వీర్యం చేశారన్నారు. కాంగ్రెస్‌ను అడ్డం పెట్టుకొని రూ.లక్షల కోట్లు దోచుకొని అదే పార్టీకి వెన్నుపోటు పొడిచి వైసిపిని స్థాపించాడన్నారు. బాబాయ్‌కి గొడ్డలి పోటు, బాబాయ్‌కి గొడ్డలి పోటు, ఆస్తి కోసం తల్లి, చెల్లిని ఇంటి నుండి గెంటేసి ఇలా కుటుంబానికే వెన్నుపోటు పొడిచారన్నారు. పారిశ్రామిక వేత్తలను బెదిరించి రాష్ట్రం నుండి తరిమేశారన్నారు. విధ్వంసం నుండి వికాసం వైపు చంద్రబాబు రాష్ట్రాన్ని ముందుకు నడపడాన్ని జీర్ణించుకోలేక జగన్‌మోహన్‌రెడ్డి, వైసిపి విషం కక్కుతున్నారన్నారు. రాష్ట్రంలో ఎక్కడైనా శవం ఉంటే రౌడీషీటర్లు, సంఘ విద్రోహ శక్తులు జైలుకు వెళితే ఏపికి రానటువంటి జగన్ నేడు వెన్నుపోటు గురించి మాట్లాడడం హాస్యాస్పదమన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు, 42వ వార్డు ఇంచార్జ్ తిమ్మారెడ్డి పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు

- కమీషనర్ రవీంద్రబాబు



పనులను పరిశీలిస్తున్న కమీషనర్

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్ :** నగర పరిధిలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు నగరపాలక కమీషనర్ యస్ రవీంద్రబాబు తెలిపారు. బుధవారం ఆయన ఎస్‌ఏపి క్యాంపులో బైపాస్ రహదారి నిర్మాణం పనులను పరిశీలించారు. ఈ సందర్బంగా కమీషనర్ మాట్లాడుతూ నగరంలో అధికంగా ట్రాఫిక్ ఉండే బళ్లారి చౌరస్తాలో వాహనాల రద్దీని నియంత్రించాలని రాష్ట్ర మంత్రి టీజీ భరత్ ఆదేశాల మేరకు ఎస్‌ఏపి క్యాంపులో బైపాస్ రహదారి నిర్మాణానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. 130కి.మీ బైపాస్ రహదారి నిర్మాణం నిర్మించి ఎస్‌ఏపి క్యాంపు అంతర్గత రహదారికి అనుసంధానం చేసి హైదరాబాద్ నుండి వచ్చే వాహనాలను ఇంటర్‌నేషనల్ ఫంక్షన్ హాల్ సమీపంలో నుండి ఆర్టీసి బస్టాండ్ సమీపంలోకి చేరుకునేలా చర్యలు చేపట్టామన్నారు. తద్వారా బళ్లారి చౌరస్తాలో ట్రాఫిక్ తగ్గుతుందన్నారు. రూ.85లక్షలతో ఈ పనులను చేపట్టామన్నారు. ఇప్పటికే డబ్ల్యూబియం రహదారి పూర్తయిందని మద్యనున్న గేటును సైతం తొలగించడం జరిగిందని బుధవారం నుండి వాహనాల ప్రయాణం మొదలైందని త్వరలో బైపాస్ రహదారి పనులు పూర్తి చేస్తామన్నారు. అంతకుముందు బుధవారపేట, సిక్యాంపు రైతుబజార్, అశోక్ నగర్ తదితర ప్రాంతాల్లో కమీషనర్ పర్యటించారు. 15వ వార్డు బుధవార పేట మైదానంలో రూ.40లక్షలతో చేపట్టిన సుందరీకరణ పనులను పరిశీలించారు. అలాగే మారెమ్మ గుడి దగ్గర ప్రధాన మురుగు కాలువ వద్ద ప్రజలు వ్యర్థాలు వేయకుండ రక్షణ వలయం ఏర్పాటు చేయాలని, ఆనంద్ థియేటర్ హంద్రీ నదిలో వ్యర్థాలు తొలగించాలని, ఒడ్డున పచ్చదనం పెంపొందించాలని ఆదేశించారు. కార్యక్రమంలో సిటీ ప్లానర్ ప్రదీప్‌కుమార్, ఇంచార్జ్ ఎస్ఈ శేషసాయి, డిఈఈలు మనోహర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, హార్టికల్చర్ ఏడి విజయలక్ష్మి, పారిశుద్ధ్య తనిఖీదారులు అనిల్, రమేష్, టీపీఈలు మహేష్, రాంమోహన్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో సుపరిపాలన ప్రారంభమై సంవత్సరం అయింది


ముగ్గులు వేసి సంబరాలు నిర్వహిస్తున్న జనసేన నాయకులు, వీర మహిళలు

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో రాక్షస పాలన ముగించి ఏడాది గడిచిందని, సుపరిపాలన ప్రారంభమై సంవత్సరం అయిందని జనసే పార్టీ నాయకులు రాచమడుగు చందు అన్నారు. బుధవారం నంద్యాలలోని స్థానిక మున్సిపల్ కార్యాలయం పక్కన పీఏవీ కాంప్లెక్స్‌లోని జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన నాయకులు సుందర్ ఆధ్వర్యంలో జనసైనికులు, వీర మహిళలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చందు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో రాక్షస పాలనను కొనసాగించిందని, కానీ ప్రజలు ఎన్‌డీఏ కూటమి ప్రభుత్వంను ఆదరించి పట్టం కట్టారని అన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా పూర్తి చేస్తుందని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ తెనాలిలో రౌడీలకు మద్దతుగా వారికి సానుభూతి తెలియజేయడం చాలా హేయమైన చర్య అని అన్నారు. ఈ సందర్భంగా జనసేనా పార్టీ వీర మహిళలు పాల్గొని సంతోషంగా ముగ్గులు వేసి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంజీవరాయుడు, రాచమడుగు రాంబాబు, శివశేఖర్, రాజు, చిన్నా, వీర మహిళలు రాచమడుగు లక్ష్మిదేవి, జ్యోతి, మల్లేశ్వరి, ఆశా ఉషా, రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ ప్రజలే నా దేవుళ్ళు

**సూపర్ సిక్స్ అమలు కై పోరాటం చేస్తాం**

**ఐదో సారి ఎమ్మెల్యే గా గెలుస్తా అని ధీమా వ్యక్తం**

**హాజరైన ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి , వైస్సార్సీపీ నేత వై. ప్రదీప్ రెడ్డి**



**మంత్రాలయం రూరల్ మేజర్ న్యూస్ :** - ఎన్నికల ముందు చంద్రబాబు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలు అమలు అయ్యే వరకు మా పోరాటం ఆగదని మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి హెచ్చరించారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు బుధవారం మంత్రాలయం లో నిర్వహించిన వెన్నుపోటు దినోత్సవం ప్రజా పోరాటానికి అభిమానులు పెద్ద ఎత్తున పోటెత్తారు. మంత్రాలయం ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి , వైస్సార్సీపీ నేత వై. ప్రదీప్ రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని వైఎస్సార్సీపీ నేతలు, నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో వెన్నుపోటు దినోత్సవం నిర్వహించారు. ముందుగా స్థానిక అబౌడీ హెటల్ వద్ద నుంచి రాఘవేంద్ర సర్కిల్ వరకు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. రాఘవేంద్ర సర్కిల్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి మాట్లాడుతూ వైస్సార్సీపీ అధికారంలో ఉన్నప్పుడు వై. ఎస్. జగన్ మోహన్ రెడ్డి ఒక్కడే చెప్పిన మాట ప్రకారం నవరత్నాలతో పాటు మరెన్నో మంచి పథకాలను ప్రజలకు అందించారు. ప్రజలు సంతోషంగా జీవించారని ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం మూడు పార్టీలు కలిసి సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయలేక పోతున్నారని మండిపడ్డారు. అప్పట్లో జగన్ మోహన్ రెడ్డి ఏడాది పాలనలో రైతులు, అక్క చెల్లెమ్మలు, అవ్వ తాత లు, వలంటీర్లు ఎంతో ఆనందంగా ఉంటే చంద్రబాబు నాయుడు ఏడాది పాలనలో మాత్రం రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేయడమే కాకుండా, వలంటీర్లు తొలగింపు, ఆరోగ్య శ్రీ పథకం నిర్వీర్యం చేయడం, విచారణ పేరుతో పెన్షన్లు తొలగింపు, తీరా చూస్తే ఎండీవోలను ఇంటికి పంపి రేషన్ కార్డు దారులకు అష్టకష్టాలు పెడుతున్నాడన్నారు. సూపర్ సిక్స్ పథకాల తో 143 హామీలను తుంగలోకి తొక్కిన ఘనత చంద్రబాబు కే దక్కుతుందని కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత వైస్సార్సీపీ సానుభూతి పరులంటు 199 మంది అధికారులను వేధింపులకు గురి చేయడం జరిగింది. రైతులకు కేంద్రం ఇచ్చే 6 వేల రూపాయలు కాకుండా కూటమి అధికారంలోకి వస్తే 20 వేల రూపాయలు అదనంగా సాయం చేస్తామని ప్రకటించారు. బాబు ఏడాది పాలన పూర్తి అయ్యే సరికి రెండో ఏడాది ఖరీఫ్ సీజన్ ప్రారంభం అవుతున్నా నేపథ్యంలో ప్రతి రైతుకు 40 వేల రూపాయలు ప్రభుత్వం బాకీ పడిందని వెంటనే రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లబ్ధిదారుల ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉంటే అంత మందికి తల్లికి వందనం లో భాగంగా 15 వేల రూపాయల చొప్పున తక్షణమే విడుదల చేయాలని కోరారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి ఏడాది గడిచిన తర్వాత ఆరోగ్య శ్రీ, ఆరోగ్య ఆసరా కు ఇవ్వాల్సిన నిధులు ఇవ్వకపోవడం తో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వెంటనే పెండింగ్ లో ఉన్న బిల్లులు విడుదల చేసి పేదల ఆరోగ్యానికి పెద్ద పీట వేయాలని కోరారు. కర్నూలు జిల్లా లో 409 ఎండీయూ వాహనాల ద్వారా రేషన్ పంపిణీ జరిగేది. అయితే కూటమి ప్రభుత్వం 409 ఎండీయూ వాహనాలను రద్దు చేయడంతో 818 మంది, ఏపీ మొత్తం మీద 9260 మందిని నిరుద్యోగులు గా మార్చడమే కాకుండా వాళ్లు ఆర్థిక పరిస్థితి ని దెబ్బ తీయడం జరిగిందని వివరించారు. సంపద సృష్టిస్తానని చెప్పిన చంద్రబాబు నాయుడు పథకాలు అమలు చేయకపోవడమే కాకుండా ప్రజల నెత్తిన భారం పడెలా పాలన చేస్తున్నాడు. ప్రోట్ కాల్ విషయం లో పోలిసు లు ఇన్ చార్జ్ లకు కాన్వయ్ తీసుకుని వెళ్తున్నారని ఎమ్మెల్యే గా నాకు ఇవ్వాల్సిన ప్రోటో కాల్ ఇవ్వడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల జరిగిన మినీ మహానాడులో నా గురించి మాట్లాడిన వ్యక్తులు గతంలో చినాన్న, చినాన్న అని ఇప్పుడు నన్నే విమర్శిస్తున్నారని ఎవ్వరిని వదిలి పెట్టే ప్రసక్తే లేదని నాయకులు, కార్యకర్తలు కూడా ఎవ్వరైన ఇబ్బంది పెడితే వారి పేర్లను రాసి పెట్టుకోండని మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వాళ్ల అంతు చుద్దామని పేర్కొన్నారు. అనంతరం అక్కడి నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ గా వెళ్లి తహసీల్దార్ రవి గారికి పలు డిమాండ్ లతో కూడిన వినతి పత్రం ను అందజేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన వారందరికీ పేరు పేరున ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు భీమిరెడ్డి,విశ్వనాథరెడ్డి, పురుషోత్తం రెడ్డి రవిచంద్ర రెడ్డి,న్యాయవాది గురురాజారావు, మాజీ జెడ్పిటిసి రాజశేఖర్ రెడ్డి, రోగప్ప బొజ్జప్ప సూగూరు లక్ష్మయ్య, గోపీనాథ్,యజేంద్ర రెడ్డి , సర్పంచ్ భీమయ్య వైస్ ఎంపీపీ రాఘవేంద్ర, సర్పంచ్ అంజి, సర్పంచ్ మధు రెడ్డి, బూదురు జక్కయ్య నాలుగు మండలాల జడ్పీటీసీలు సర్పంచులు ఎంపీటీసీలు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com

గురువారం | 05 జూన్ 2025

## వెన్నుపోటు కార్యక్రమానికి ర్యాలీగా బయలుదేరిన వైసీపీ శ్రేణులు




వెన్నుపోటు కార్యక్రమానికి భారీగా బయలు దేరిన సి.బెళగల్ వైసీపీ నాయకులు

**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** వైస్సార్సీపీ బుధవారం తలపెట్టిన వెన్నుపోటు దినం కార్యక్రమనికి మండల నుండి వైసీపీ శ్రేణులు బైక్ ర్యాలీగా బయలుదేరారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి నేటితో ఏడాది పూర్తి అయి ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయక పోగా వైసీపీ నాయకులపై దృష్ప్రచారం చేస్తూ ప్రజలను మభ్యపెడుతూ ప్రశజలను మోసం చేస్తూన్నా కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలు అమలు చేయాలనీ వెన్నుపోటు దినం అనే కార్యక్రమం ద్వారా నిరసన కార్యక్రమాలు చెపట్టారు. అందులో భాగంగా గూడూరులో నిర్వహించ తలపెట్టిన వెన్నుపోటుదినం కార్యక్రమానికి సి.బెళగల్ మండలం నుండి వైసీపీ నాయకులు కార్యకర్తలు భారీగా బైక్ ర్యాలీగా బయలుదేరారు.

## జియో మైసూర్ కంపెనీ ప్రతినిధి పై ఆర్డీవోకు ఫిర్యాదు

**ఫిర్యాదు చేసిన విద్యుత్ స్తంభాల రైతులు**



**తుగ్గలి,మేజర్ న్యూస్:** పత్తికొండ నియోజకవర్గం తుగ్గలి మండలము పగిడిరాయిలో నున్న జియో సర్వీసెస్ కంపెనీ ప్రతినిధి పై చర్యలు తీసుకోవాలని రాంపల్లి, పెండేకల్లు, రామలింగయ్య పల్లె, చెన్నంపల్లి, పి కొత్తూరు పగిడిరాయి గ్రామాల రైతులు బుధవారం పత్తికొండ ఆర్డిఓ భరత్ నాయక్కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రైతుల మాట్లాడుతూ జియో మైసూర్ కంపెనీ ప్రతినిధి గ్రామంలో బంగారం తవ్వకాలు జరుపుతున్నారని, అందుకు అవసరమైన విద్యుత్ కొరకు నునుసరాళ్లు గ్రామం నుండి పగిడిరాయి వరకు రైతులకు అనుమతి లేకుండా విద్యుత్ స్తంభాలను మా పొలాలలో నాటడం జరిగిందన్నారు. ఈ విషయము పై పలుసార్లు జియో మైసూర్ కంపెనీ ప్రతినిధికి చెప్పడం జరిగిందని అయితే ఆ ప్రతినిధి రాంపల్లి గ్రామానికి రైతులతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి రైతుల పొలాల అందరికీ నష్టపరిహారము అందిస్తామని మే నెల 27వ తేదీన చెప్పడం జరిగిందన్నారు. అయితే ఆ కంపెనీ ప్రతినిధి నష్టపరిహారం రైతులకు చెల్లిస్తామని చెప్పి ఇంతవరకు నష్టపరం చెల్లించలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. అందుకు తమకు న్యాయం చేయాలని ఆర్డీవో కి రైతులు విన్నవించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాలకు చెందిన రైతులు పాల్గొన్నారు.

## ఈనెల 11న యాగంటిపల్లె పెద్దమ్మ జాతర



పెద్దమ్మ తల్లి (ఫైల్ ఫోటో)

**బనగానపల్లెమేజర్‌రూరల్,న్యూస్ః** బనగానపల్లె మండల పరిధిలోని యాగంటిపల్లె గ్రామంలో ఈ నెల 10,11వ తేదీల్లో గ్రామ దేవత పెద్దమ్మ తల్లి జాతరను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు. గ్రామంలో 1985 ఫిబ్రవరిలో అమ్మవారి జాతర నిర్వహించారని అప్పటి నుంచి గ్రామంలో జాతర చేయడం కుదరడం లేదని ఈ ఏడాది 41 సంవత్సరాల కావడంతో గ్రామ పెద్దలు జారతకు ముహుర్తం ఖరారు చేశారు. ఇప్పటికే గ్రామంలో అన్ని కుటుంబాలు జాతరకు సంబంధించిన కార్యక్రమాలలో నిమజ్జనమయ్యారు. 40సంవత్సరాల తరువాత గ్రామంలో జరుగుతున్న అత్యంత ప్రతిష్టాత్మకమైన పెద్దమ్మ తల్లి జాతర కావడంతో అప్పుడే గ్రామంలో పండుగ వాతావరణం నెలకొనింది.

## ఐరన్బండలో పాముల సయ్యాట

**గోనెగండ్ల, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని ఐరన్బండ గ్రామంలో బుధవారం మధాహ్నం ఎన్నెకండ్లకు వెళ్లే గ్రామ శివార్లలో పాములు సయ్యాటలాడాయి. దాదాపు గంట పాటు రెండు పాములు సయ్యాట ఆడటంతో గ్రామస్థులు పాముల సయ్యాటనుచూసేందుకుపెద్దఎత్తున గుమిగూడారు. గుమిగూడిన జనం శృబ్దం పెద్దగా వస్తున్నప్పటకి పాములు ఏమాత్రం లెక్కచేయకుండా తమ సయ్యాటను సాగించాయి. గంట తరువాత అలసిన పాములు చెట్ల పొదలలోకి వెళ్లి పోయాయి. గ్రామస్థులు, యువకులు తమ సెల్‌ఫోన్లో పాముల సయ్యాటను వీడియో తీసుకున్నారు. వర్షాకాలం వస్తుండటంతో పాములు సయ్యాటఆడేందుకు ఇదే సరైన సమయంఅని గ్రామస్థులు తెలిపారు.



ఐరన్బండలో పాముల సయ్యాట అడుతున్న దృశ్యం

## డిఎస్పిని కలిసిన యాదవ సంఘం తాలూకా అధ్యక్షులు



**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ ప్రమోద్‌ను ఆళ్లగడ్డ తాలూకా యాదవ సంఘం అధ్యక్షులు బండారు భాస్కర్ యాదవ్ తదితరులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను కలిసి శాలువా పూలమాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పడకండ్ల మాజీ కౌన్సిలర్ నరసింహులు, ఉయ్యా లవాడ మం డలం పాపం పల్లె యాదవ సంఘం అధ్యక్షులు ఇంటి వెంకటసుబ్బయ్య, టీచర్ నరసిం హుడు, నరసయ్య, నరసింహుడు తదితరులు పాల్గొన్నారు.

## ప్రోత్సాహక బహుమతులు పంపిణీ

**ఎమ్మెల్యే అఖిలప్రియ కు కృతజ్ఞతలు తెలిపిన మహిళా మణులు**



బహుమతులు సాధించిన వారితో ఇన్నర్ వీల్ క్లబ్ సభ్యులు

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్:** అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల సందర్భంగా ఈ ఏడాది మార్చి 1న ఆళ్లగడ్డ ఇన్నర్ వీల్ క్లబ్ ఆధ్వర్యంలోఅమ్మవారి శాల ఆవరణలో నిర్వహించిన వంటల పోటీలలో పాల్గొన్న మహిళలకు ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ప్రోత్సాహక బహుమతులను ప్రకటించడం జరిగింది. ఆళ్లగడ్డలోని రోటరీ క్లబ్ కార్యాలయంలో బుధవారం ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ప్రకటించిన విధంగా బహుమతులను ఇన్నర్ వీల్ క్లబ్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఇన్నర్ వీల్ క్లబ్ అధ్యక్షురా లు జి.ఉషారాణి మాట్లాడుతూ ఇన్నర్ వీల్ తరఫున నిర్వహించిన వంటల పోటీలలో మరో 18 మంది మహిళలకు కూడా ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ప్రోత్సాహక బహుమతులను ప్రకటించి.. ఈరోజు వాటిని తమకు అందజేయడంతో పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతులను అందజేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూమా అఖిలప్రియకు ఇన్నర్ వీల్ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ఉషారాణి తెలిపారు. ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ నియోజకవర్గ ఆడపడుచుగా మహిళలు అందరినీ గౌరవిస్తూ వంటల పోటీలలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతులను ప్రకటించడం పట్ల పోటీలలో పాల్గొన్న మహిళలందరూ కూడా ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ప్రెసిడెంట్ ఉషారాణి తెలిపారు. ఈసందర్భంగా గుండా శ్యామల, మాబుచాంద్, మహిజ, సుమలత, స్వర్ణ, లలితావాణి లక్ష్మీదేవి తదితరులకు ప్రెసిడెంట్ ఉషారాణి, ఇన్నర్ వీల్ సభ్యులు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్నర్ వీల్ క్లబ్ సభ్యులు గాయత్రీ దేవి, సుజాత,ఉమ, శ్రీలక్ష్మి, విజయ తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ అరాచక నిర్బంధ విముక్తి దినం



గొడ్డలితో హత్య చేస్తు నిరసన తెలుపుతున్న టీడీపీ నాయకులు

**గోనెగండ్ల, మేజర్ న్యూస్:** వైసీపీ ఆరాచక నిర్బంధ సంకెళ్లను తెంచి ఏపీ ప్రజలకు గత ఏడాది జూన్ 4న కూటమి ప్రభుత్వం విముక్తి కలిగించిన రోజని అలాగే వైసీపీ కి గొడ్డలి పోటు దినం అని గోనెగండ్ల మండల టీడీపీ యూత్, టీఎన్ఎస్ఎఫ్ నాయకులు రంగస్వామి నాయుడు, నాగరాజు, సందీప్నాయుడు, జయపాల్, వినోద్ గౌడ్ అన్నారు. బుధవారం మండల కేంద్రమైన గోనెగండ్లలో ఎమ్మిగనూరు, కర్నూలు ప్రధాన రహదారి పై నిరసన కార్యక్రమం చేపట్టారు. మాజీ సీఎం జగన్ చిన్నాన్న వైఎస్ వివేకానందరెడ్డిని గొడ్డలితో హత్య చేసినట్లు నిరసన తెలి పారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ 2024 జూన్ 4న వైసీపీ ప్రభుత్వంకు చమరగీత పాడిన రోజని ఏపీ ప్రజలకు వైసీపీ రాక్షస పాలన నుంచి విముక్తి లభించిదన్నారు. వైసీపీ నాయకులు ప్రజా తీర్పుకు విరుద్ధంగా జూన్ 4న వెన్నుపోటు దినం అటు నిరసన తెలపడం సిగ్గుచేటన్నారు. మాజీసీఎంజగన్‌తనతల్లి,చెల్లి, బాబాయికి వెన్నుపోటు ఎవరు పొడిచారో ఏపీ ప్రజలకు బాగా తెలుసునని ఎద్దేవ చేశారు. వైసీపీ ప్రభుత్వం చేసిన పలు అవినీతి పనులను గురించి వివరించారు. ఈకార్యక్రమంలో టీడీపీ సీనియర్‌నాయకులు బేతా బడేసా, రామాంజినేయులు, సత్యంస్వామి, నూరహమ్మద్, హెచ్‌కైరవాడి ఎస్సీ సెల్ నాయకుడు పెద్దయ్య. బాబు నాయుడు, లక్ష్మికాంత్, రాజశేఖర్ ఆచారి, మునెప్ప, రంగస్వామి, పాల్గొన్నారు.

## వృద్ధులకు, దివ్యాంగులకు రేషన్ డోర్ డెలివరీలో జాప్యం వద్దు.. సబ్ కలెక్టర్



హెచ్ .కైరవాడిలో రేషన్ దుకాణం రికార్డులను పరిశీలిస్తున్న ఆదోని సబ్ కలెక్టర్ మౌర్యభరద్వాజ్

**గోనెగండ్ల, మేజర్ న్యూస్:** రేషన్ డీలర్లు వృద్ధులకు, దివ్యాంగులకు తప్పని సరిగా రేషన్ ను డోర్ డెలివరి చేయాలని జాప్యం కూడదని ఆదోని సబ్ కలెక్టర్ మౌర్యభరద్వాజ్ రేషన్ డీలర్లుకు ఆదేశించారు. బ ధవారం మండల పరిధిలోని హెచ్ కైరవాడిలోని 16వ రేషన్ షాపును సబ్ కలెక్టర్ తనిఖీ చేశారు. షాపుకు సంబందించి రేషన్ కార్డు దారులు ఎంతమంది ఉన్నారని అడిగి తెలుస కున్నారు. అలాగే ఇంతవరకు ఎంత మందికి రేషన్ పంపిణీ చేశారు. ఇంకా ఎంత మందికి రేషన్ పంపిణీ చేయాల్సి ఉంది ఎందుకు ఆలస్యం అవుతుందని డీలర్‌ను ఆరా తీశారు. దివ్యాంగులకు, 65 ఏళ్లు నిండిని వృద్ధులకు ఎంత శాతం ఇంటి కి వెళ్లి సరుకులు పంపిణీ చేశారని ప్రశ్నించారు. డీలర్ ఇప్పటి వరకు తక్కువ శాతం డోర్ డెలివరి చేసినందుకు సబ్ కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. రేపటి లోగా 100 శాతం డోర్ డెలివరీ పూర్తి చేయాలని ఆదేశించారు. రికార్డులను పరిశీలించారు. స్టాక్ ఎంత ఉన్నది తెలుసుకున్నారు. చెక్కర ఇతర రేషన్ వస్తువుల నిల్వలను పరిశీలించారు. రికార్డులలో ఉన్న స్టాక్కు సరిపోయిందా లేదా అని తనిఖీ చేశారు. అలాగే స్థానికంగా ఉన్నరేషన్కార్డు దారులతో మాట్లాడారు. రేషన్ సక్రమంగా అందుతుందా లేదా, బియ్యం నాణ్యత ఏలా ఉంది. అని అడిగి తెలుసుకున్నారు. అలాగే షాప్ ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు సాయం త్రం 4 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు తప్పని సరిగా తెరిచి ఉంచాలని షాప్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని డీలర్ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కుమారస్వామి, శ్రీనివాసరాజు, శిరీషా రెవెన్యూసిబ్బంది పాల్గొన్నారు.

## భూసార పరీక్షలు పంట మార్పిడి తప్పనిసరి

**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** రైతులు తమ పొలాలకు సాగు చేసుకునే ముందు భూసార పరీక్షలతో పాటు పంట మార్పిడి తప్పనిసరి అని కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ మరియు భారత వ్యవసాయ పరిశోధన మండలి సంయుక్తంగ ఆధ్వర్యంలో, రాష్ట్ర వ్యవసాయ శాఖ మరియు కృషి విజ్ఞాన కేంద్రం యాగంటిపల్లె వ్యవసాయ పరిశోధకులు అన్నారు. బుధవారం వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం చాగలమర్రి మండలంలోని వనిపెంట, చాగలమర్రి గ్రామాల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి శాస్త్రవెత్త, డా. వెంకటేశ్వర్లు మరియు లికేవీకే శాస్త్రవెత్త రవి గౌడ్ మండల వ్యవసాయ అధికారి రంగ నేతాజీ పాల్గొని రైతులు కేవలం వ్యవసాయం మాత్రమే కాకుండా అనుబంధ రంగలైన పశుపోషణ, ఉద్యాన వంటి వాటిపై ద్రుష్టి సారించి వ్యవసాయం వ్యాపారంగా మార్చుకొని అధిక ఆదాయం పొందాలన్నారు. మరియు ఖరీఫ్ ముందు చేపట్టాల్సిన సన్నద్దత కార్యక్రమాలపైవివరించారు. ఇందులోభూసారాఆధారితఎరువుల యాజమాన్యం, విత్తనశుద్ధి, పంట మార్పిడి మరియు అంతరపంట విధానాలపై వివరించారు. మొక్కజొన్న, కంది, వరి, పంటల్లో సస్యరక్షణ చర్యలైన విత్తన శుద్ధి, తెగుళ్ళు, మరియు పురుగు మందుల యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు. అలాగే వ్యవసాయ శాఖ అందిస్తున్న ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ఐ సి ఏ ఆర్ శాస్త్రవెత్త డా. వెంకటేశ్వర్లు, కేవీకే శాస్త్రవేత్త రవి గౌడ్, మండల వ్యవసాయ అధికారి రంగ నేతాజీ, వ్యవసాయ సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు. గ్రామ సర్పంచ్ రేనాటి బాలేశ్వర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించాల్సిన ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రేనాటి బాలేశ్వర్ రెడ్డిని సామాన్య రైతు లాగా కూర్చోబెట్టడం కోసమెరుపు..



సూర్య www.suryaa.com



# ఆళ్లగడ్డలో వెన్నుపోటు దినోత్సవం విజయవంతం

**-ప్రజలకు వెన్నుపోటు పొడిచిన కూటమి ప్రభుత్వం..**
**-మాజీ ఎమ్మెల్యే గంగుల నాని -మోటర్ సైకిళ్లతో భారీ ర్యాలీ**




వినతిపత్రం అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే గంగుల నాని,భూమాకిశోర్‌రెడ్డి

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రజలను అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం వెన్నుపోటు పొడిచిందని మాజీ ఎమ్మెల్యే గంగుల నాని, తాలూకా వైకాపా నాయకులు భూమా కిషోర్ రెడ్డి లు అన్నారు. ప్రభుత్వం యొక్క వైఖరిని నిరసిస్తూ వైకాపా రాష్ట్రమంతటా వెన్నుపోటుదినోత్సవ కార్యక్రమాన్నిబుధవారం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా నియోజకవర్గ కేంద్రమైన ఆళ్లగడ్డలో వైకాపా ఆధ్వర్యంలో వెన్నుపోటు దినోత్సవ కార్యక్రమం భారీగా జరిగింది. నాలుగు రోడ్ల కూడలిలోని వైయస్సార్ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే గంగుల నాని, భూమా కిషోర్ రెడ్డి తదితరులు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి తాసిల్దార్ జ్యోతి రత్నకుమారికి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గంగుల నాని మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడాది పూర్తయిన ఎన్నికల హామీలను అమలు చేయలేదన్నారు. సూపర్ సిక్స్ పథకాలు అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేస్తామని ప్రజలకు మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ పథకాలను అమలు చేయకుండా ప్రజలకు వెన్నుపోటు పొడిచారని ఆరోపించారు. సంపద సృష్టిస్తామని చెబుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు హయాంలోవాళ్ల ఎమ్మెల్యేలేసంపద సృష్టించుకుంటున్నారని ఆయన విమర్శించారు. అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం, ప్రతి ఆడబిడ్డకు 1500, మహిళలకు ఉచిత బస్సు కార్యక్రమాలు ఎక్కడ అని ప్రశ్నించారు. అమరావతి పేరుతో ప్రజా సంక్షేమాన్ని విస్మరించారన్నారు.ఎన్నికల హయాంలో వైకాపా ప్రభుత్వం ఇచ్చే పథకాలే కాకుండా మరిన్ని ఎక్కువ పథకాలు అమలు చేస్తామని మోసపూరిత వాగ్దానాలు చేశారన్నారు. తాలూకా వైకాపా నాయకులు భూమా కిషోర్ రెడ్డి మాట్లాడుతూ ఉచిత ఇసుకతో పాటు మరిన్ని పథకాలు అమలు చేస్తామన్న చంద్రబాబు ఏ ఒక్కటీ అమలు చేయలేకపోయారన్నారు. ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చి ప్రజలకు వెన్నుపోటు పొడిచారని ఆయన ఆరోపించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైకాపా మైనారిటీ నాయకులు షేక్ బాబూలాల్, ఎంపీపీ గజ్జల రాఘవేంద్రారెడ్డి, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ గంధం రాఘవరెడ్డి, కౌన్సిలర్ గొట్లూరు సుధాకర్ రెడ్డి, ఆజాద్, భూమా వీరభద్ర రెడ్డి, అంబటి మహేశ్వర్ రెడ్డి, తదితర వైకాపా నాయకులు, కార్యకర్తలు, గంగుల అభిమానులు పాల్గొన్నారు.

# ప్రజలుమెచ్చే పాలనే కూటమి ప్రభుత్వం లక్ష్యం

**-సూపరిపాలనకు ఏడాది కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ చంద్రశేఖర్**

**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** సి.బెళగల్ మండలంలో బుధవారం కూటమి ప్రభుత్వం సూపరిపాలనకు ఏడాది పూర్తి అనే కార్యక్రమాన్ని టీడీపీ నాయకులు నిర్వహించారు.టీడీపీ మండల నాయకులు, కార్యకర్తలు స్థానిక మండలంలో ఎన్టీఆర్ పార్క్‌కు చేరుకొని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల మాజీ జడ్పీటీసీ చంద్రశేఖర్ మాట్లాడుతూ నేటితో వైఎస్సార్ పార్టీ అధికారం కోల్పోయి పీడ వీరగడైయి సంవత్సరం పూర్తయిన సందర్భంలో రాష్ట్ర వ్యాప్తంగా కూటమి ప్రభుత్వం "సూపరిపాలనకు ఏడాది పూర్తి" అనే కార్యక్రమాన్ని నిర్వహించి ఈ కార్యక్రమం ద్వారా



సూపరిపాలనకు ఏడాది పూర్తి కార్యక్రమంలో టీడీపీ నాయకులు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు కూటమి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమం, అభివృద్ధి పై వివరించారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అవ్వ తాతలకు, విత్తంతువులకు రూ.4వేలు దివ్యాంగులకు రూ.60వేలు అందించిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు. ఇదేనెల 12వ తేదిన ఇంట్లో స్కూల్ కెళ్లే పిల్లలందరికి విద్యాదీవెన పథకం ద్వారా రూ.15వేలు తల్లి ఖాతాలో జమ చేయబోతున్నారన్నారు. అన్నదాత సుఖీభవ పథకం రైతుల ఖాతాలో పెట్టుబడి సాయం అందిచనుందని అలాగే ద్వారా గ్రామాల్లో సిసి రోడ్లు, డ్రైనేజీల నిర్మాణాలు చేపట్టమని, రోడ్లకు గుంతలు పుడ్చే కార్యక్రమం చేపటమని తెలిపారు. ఎన్నికల హామీలను అమలు చేసి తీరుతుందని తెలిపారు. రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు పరుగులు పెట్టిస్తూన్నా కూటమి ప్రభుత్వం పై జగన్ మోహన్ రెడ్డి ఓర్వలేక దుష్ప్రచారం చేస్తున్నారని, కుటుంబానికి వెన్నుపోటు బాబాయికి గొడ్డలి పోటు ఇదే జగన్ మోహన్ రెడ్డికి తెలిసిన పోటని ఏద్దేవాచేశారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు చిన్న తిమ్మప్ప, ఈరన్న గౌడ్,మాజీ జడ్పీటీసీ చంద్రశేఖర్, ధనుంజయ్,బాలాజీ వెంకటేష్, బీమన్న, నాగరాజు, రామకృష్ణ, దూద్ వలి,యాకోబు, బిసన్న పాల్గొన్నారు.

## సబ్సిడీ వేరుశనగ విత్తనాలు పంపిణీ

**పత్తికొండ ,మేజర్ న్యూస్ :** ఎమ్మెల్యే శ్యాంబాబు చేతుల మీదుగా వేరుశన విత్తనాలు40%రాయితీతో రైతులకు పంపిణీ చేశారు. బుధవారం పందికోన గ్రామంలో రైతు సేవా కేంద్రములో వ్యవసాయ అధికారులుఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సకాలంలోరైతులకు వ్యవసాయశాఖ ద్వారా విత్తనాలు పంపిణీ చేయడం చాలా సంతోషమని హర్షంవ్యక్తం చేశారు.రైతులకు విత్తనాల కొరతఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ఆయన తెలిపారు.రైతులు అధికారులకు సహాయ సహకారాలు అందిస్తూ రైతులు అధికారులతో పని చేయించుకోవాలన్నారు కూటమి ప్రభుత్వం రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటుందన్నారు. రైతులు ప్రభుత్వం అందించే పథకాలను సద్వినియోగ పరుచుకోవాలని తెలిపారు. ఏడిఏ, మోహన్ విజయ్ కుమార్‌మండల వ్యవసాధికారి వెంకటరాముడు సర్పంచ్ మంజుల టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు సాంబశివరెడ్డి సాంబ శివరెడ్డి, రామానాయుడు,బత్తిన లోకనాథ్,టిడిపి నాయకులు,కడవల సుధాకర్ కడవల కాసిం,పాలేగార్ చేన్నమ్మనాయుడు,జటంగిరాజు,బాలరాజ్ గౌడ్, రాముడు, వ్యవసాయ విస్తరణ అధికారులు రియాజ్ బాషా,శ్రీనాథ్ విహెచ్ఎ రమేష్ పాల్గొన్నారు.



# సర్పంచును అవమానించిన వ్యవసాయ అధికారులు

**ప్రోటోకాల్ పాటించలేదని జిల్లా కలెక్టరుకు ఫిర్యాదు చేస్తున్న సర్పంచ్**



**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** చాగలమర్రి మండల పరిధిలోని డి.వనిపెంట పంచాయతీలో బుధవారం కేంద్ర రాష్ట్ర వ్యవసాయ సంయుక్త శాఖ ఆధ్వర్యంలో కృషి విజ్ఞాన్ కేంద్రం యాగంటిపల్లె వ్యవసాయ శాస్త్రవేత్తలచే వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. గ్రామపంచాయతీ పరిధిలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి సర్పంచ్ రేనాటి బాలేశ్వర్ రెడ్డి పిలిచి సంబంధిత అధికారులు ప్రోటోకాల్ పాటించకుండా అవమానించారని సర్పంచ్ బాలిశ్వర్‌రెడ్డి వాపోయారు. గ్రామపంచాయతీ ఆవరణములో నిర్వహించే ప్రతి కార్యక్రమం సర్పంచ్ అధ్యక్షతన నిర్వహిస్తారని అయితే సంబంధిత వ్యవసాయ అధికారిరంగా నేతాజీ సర్పంచ్కు కేటాయించిననియమ నిబంధనలు పాటించకుండా సామాన్య రైతు లాగా చేసి అవమానించారని. వ్యవసాయ అధికారి రంగ నేతాజీపై జిల్లా కలెక్టర్ ఫిర్యాదు చేస్తానని ఆయన తెలిపారు. ఈ విషయంపై మండల సర్పంచులు ఖండించారు వ్యవసాయ అధికారి రంగ నేతాజీ చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## మతసామరస్యం పాటిస్తూ పండుగలు జరుపుకుందాం

**చాగలమర్రి,మేజర్‌న్యూస్ :** ప్రజలు మత సామరస్యం పాటిస్తూ బక్రీద్ పండుగను ప్రశాంతంగాజరుపుకోవాలనిఎస్ఐ సురేష్ అన్నారు. బక్రీద్ పండగ నేపథ్యంలో బుధవారం అన్ని వర్గాల పెద్దలతో స్థానిక పోలీసు స్టేషన్లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ చాగలమర్రి ప్రశాంతతకు పేరని, అదే సంప్రదాయాన్ని కొనసాగిస్తూ, పండుగలను శాంతియుతంగా జరుపుకోవాలన్నారు. కార్యక్రమంలో పీస్ కమిటీ సభ్యులు, మత పెద్దలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎస్ఐ

# ఆకట్టుకున్న గుర్రపు పందాలు



**మిడుతూరు మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని మిడుతూరులో శ్రీ అభ య ఆంజనేయ స్వామి ప్రతిష్ఠ కార్య క్రమంలో గుర్రపు పందాలను కాతా రమేష్ రెడ్డి కాతా రామచంద్ర రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ పందాలను బుధవారం నాడు ఉదయం ఏడు గంటలకు ప్రారంభించారు. గ్రామంలో నిర్వహించిన గుర్రపు పందాలు అందరినీ ఆకట్టుకు న్నాయి. వాటిని చూడ టానికి చుట్టుపక్కల గ్రామాల నుంచి విశేషంగా జనం తరలివచ్చారు. గ్రామంలో శ్రీ అభయ ఆంజనేయ స్వామి ప్రతిష్ట మహో త్స వైభవంగా సాగింది.ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఖాతా రామచంద్ర రెడ్డి గ్రామ పెద్ద లు టిడిపి మండల కన్వీనర్ కాతా రమేష్ రెడ్డి బుధవారం గుర్రపు పందాలు నిర్వహించారు.విజేతలకు నగదు బహుమతులు అందజేశారు మొదటి బహుమతి వీపనగండ్ల గ్రామానికి బడే బాషా, 30తులాల వెండి రెండవ బహుమతి మిడుతూరు చెందిన ముర్తుజవలి 25తూలాల వెండి మూడో బహుమతి కోవెలకుంట్లకు చెందిన జ్యోతీ 20తులాల వెండి బహుమతులు కాతా రమేశ్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో కాత హరి, తూ వ్వా రామ నాగేషశ్వర్ రెడ్డి యరభం ప్రమోద్, గంగిరెడ్డి గారి శ్రీనాథ్ రెడ్డి ,కృష్ణ మోహన్ శెట్టి ,బన్నూరు సర్వోత్తమ రెడ్డి,మధు గోపాల్ ,చల్లా నాగేష్ ఐటీడీపీ కన్వీనర్ ఇంతియాజ్ భాష, డీలర్ లక్ష్మి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# చంద్రన్న ఆరుహామీలు అమలు పరిచేదెన్నడు..!!

**★ప్రజలను వెన్నుపోటు పొడచడం మానుకోరా**
**★రైతులు, మహిళలు, నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం..**
**★ప్రజా సంక్షేమం,రాష్ట్రాభివృద్ధి జగనన్నతోనే సాధ్యం.. మాజీ ఎంపి బుట్టారేణుక**

**ఎమ్మిగనూరు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** ఏడాది క్రితం ఎన్నికల ముందు ప్రజలకు అందిస్తానన్న ఆరు హామీలు పరిచేది ఎన్నడు.. ఏడాది కాలంగా హామీలు నెరవేర్చక రాష్ట్ర ప్రజలను వెన్నుపోటు పొడుస్తున్నావు.. ఇది మీ 40 ఏళ్ల రాజకీయ చరిత్రకు పరాకాష్టగా మిగులుతుంది అంటూ కర్నూలు మాజీ ఎంపి, ఎమ్మిగనూరు వైకాపా ఇంచార్జ్ బుట్టారేణుక కూటమి పాలనకు, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు హితవు పలికారు.బుదవారం వైకాపా అధినేత వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి ఆదేశాలమేరకు వెన్నుపోటు దినోత్సవం పార్టీ శ్రేణుల అఖండంగా తరలిరాగా భారీ ర్యాలీని పార్టీ కార్యాలయంనుండి ఓంవాంతి కూడలి, వైఎస్ఆర్ విగ్రహం వరకు చేరుకుని రాజన్నకు గజమాల వేసి ఘననివాళి తెలిపారు. అక్కడి నుండి ప్రదాన కూడలి సోమప్పసర్కిల్ మీదుగా తాశీల్దారు కార్యాలయం చేరుకున్నారు. అనంతరం డిప్యూటి తాశీల్దార్‌కు కూటమి ప్రభుత్వం మోసపూరిత పాలన పై వినతి పత్రం అందించారు. అనంతరం వేలాదిగా తరలివచ్చిన పార్టీ శ్రేణులు, ప్రజలను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి పాలన అదికారం చేపట్టి సంవత్సరం గడుస్తున్నా సజల సంక్షేమం. రాష్ట్ర అధివృద్ధిపై ద్యాస లేకుండా 1. 35 లక్షల కోట్ల రూపాయలు అప్పులు చేసి ఎవరికి ఇచ్చారని ప్రశ్నించారు. పేదలతో చెలగాటం ఆడుతూ నిరుద్యోగాన్ని పెంచి పోసిస్తున్నారని విమర్శించారు. 20 లక్షల ఉద్యోగాలు మాట దెవుడెరుగు కనీసం ఎన్నికల హామీలో ఇచ్చిన మాట ప్రకారం నిరుద్యోగ బృతి 3 వేల రూపాయల మాటేంటి అన్నారు. మహిలలకు అమ్మకు వందనం అంటూ ఆమలు చేస్తామని ఏడాదిగా పిల్లల చదువులకు ఒక్కరూపాయికూడా విదల్చలేదన్నారు. ప్రజారోగ్యాన్ని అటకెక్కించిన పాలన రాష్ట్రంలో కొనసాగిస్తున్నారన్నారు. బిసిలకు 50 ఏళ్లకు పెన్షన్ ఎక్కడ అందించారో చెప్పాలన్నారు. అన్నం పెట్టే రైతన్నకు సున్నం పెడుతూ పాలన సాగిస్తున్నారు ఇందుకు నిదర్శనం పంటలకు గిటుబాటు ధరలు అందించడంలేదన్నారు. కనీసం పంటనష్టాలు చవిచూసినా పంటలభీమా వర్తింప చేయ్యలేక పొయ్యారని ధ్వజమెత్తారు. విత్తులేదు.. ఎరువులు అందించరు. ముందస్తు పెట్టుబడి సాయం అందిస్తాం అని 20 వేల రూపాలను ఎక్కడ జమ చేశారని అన్నదాతలకు తెలపాలని డిమాండ్ చేశారు. ఒక పెన్షన్ పథకం అమలు చేసి అందులో కోతలు పెట్టి వృద్దులు, వితంతువులు, వికలాంగుల జీవితాలతో చెలగాటం అడుతున్నారని దుయ్యబట్టారు. ఇక రేషన్ కష్టాలను మళ్లీ ప్రజలకు రుచి చూయించిన ఘనత దక్కించుకున్నారన్నారరు. ఇలా ప్రజలకు వెన్నుపోటు పొడవడమే పరమావదిగా అనుభవం ఉన్న చంద్రబాబు పాలన నిలుస్తుందన్నారు. సూదీర్ఘ ముఖ్యమంత్రిగా ఉన్నామని గొప్పలు చెప్పుకోవడం తప్ప రాష్ట్ర ప్రయోజనాలకు ఏనాడు పాలన అందించలేదన్నారు. 2019 ఏడాదిలో పాలన పగ్గాలు చేపట్టి జగనన్న కరోనా అక్షణమే పలుకరించి ఇబ్బందులు పెట్టినా ప్రజల ఆరోగ్యం ఎంత ముఖ్యమో అంతే ముఖ్యంగా సంక్షేప పథకాలు అందించిన ఘణతను చాటుకున్నారన్నారు. ఇచ్చిన మాట ప్రకారం పార్టీలు చూడకుండా నవరత్నాలు అందించి ప్రజానాయకుడిగా పేరు తెచ్చుకోవడం జరిగిందన్నారు. ఆశేషంగా తరలివచ్చిన ప్రజలకు, పార్టీ శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో బుట్టా నీలకంఠప్ప, బుట్టా ప్రతుల్, ఎర్రకోట జగన్మోహన్‌రెడ్డి, ఎర్రకోట రాజీవ్‌రెడ్డి, మండల నాయకులు బసిరెడ్డి, శివారెడ్డిగౌడు, కృష్ణారెడ్డి, వివిధ విభాగాల కన్వీనర్లు, ఎంపిటిసిలు, సర్పంచులు పాల్గొన్నారు.



# సీసీఆర్సీ కార్డులను కౌలు రైతులకు పంపిణీ చేయాలి

## – 65 ఏళ్ళ వృద్ధులకు ఇంటి వద్దకే రేషన్ పంపిణీ



వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** జిల్లాలోని అర్హులైన కౌలు రైతులకు సీసీఆర్‌సి కార్డులు పంపిణీ చేయాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రభుత్వ చౌక దుకాణాల నిత్యావసర సరుకుల పంపిణీ, సీసీఆర్సీ కార్డులు, పిజిఆర్ఎస్ తదితర అంశాలపై తహశీల్దార్లు, ఆర్డీవోలతో సమీక్షించారు. ఈసమీక్షలో జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్, డీఆర్వో రామునాయక్, కలె క్టరేట్ ఏఓ రవికుమార్, సిబ్బంది పాల్గొన్నారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభమవుతున్న నేపథ్యంలో అర్హులైన కౌలు రైతులకు సీసీ ఆర్‌సీ కార్డులు పంపిణీ చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తహశీల్దార్లను ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన 30వేల సీసీఆర్సీ కార్డుల లక్ష్యాన్ని జూన్, జూలై మాసపు చివరిలోగా పంపిణీ చేయాలన్నారు. ప్రభుత్వ చౌక దుకాణాలను పరిశుభ్రంగా ఉంచుకునేలా తహశీల్దార్లను డీలర్లతో సమావేశం నిర్వహించుకుని వారికి అవగాహన కల్పించాలన్నారు. ఉదయం 8గంటల నుంచి 12గంటల వరకు సాయంత్రం 4గంటల నుంచి 8గంటల వరకు రేషన్‌కార్డుదారులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేయడంతో పాటు మధ్యాహ్నం 12గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు 65ఏళ్ళు పైబడిన వారి ఇంటింటికి వెళ్లి నిత్యావసర వస్తువులు డీలర్లు పంపిణీ చేసేలా తహశీల్దార్లు చర్యలు తీసుకోవాలన్నారు. గ్యాస్ సిలిండర్లకు రసీదులో కంటే అదనంగా తీసుకుంటున్నారన్న ఫిర్యాదులు వస్తున్నాయని వాటిపై దృష్టి సారించాలని తెలిపారు.

# పండుగలు కలిసి మెలసి జరుపుకోవాలి

## – ఎస్పీ విక్రాంత్ పాటిల్





సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ విక్రాంత్ పాటిల్

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** ప్రజలందరు కలిసిమెలసి పండుగలు జరుపుకోవాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ అన్నారు. బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో శాంతియుత సమావేశం నిర్వహించారు. ఈ నెల 7న బక్రీద్ పండుగ సందర్భంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండ నగరంలో వివిధ వర్గాలకు చెందిన సామాజిక మత పెద్దలతో ఎస్పీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలు కుల, మతాలనే బేధం లేకుండ భక్తి ప్రపత్తులతో ఆధ్యాత్మిక వాతావరణంలో పండుగలు జరుపుకోవాలన్నారు. అందరు కలిసి మెలసి సోదరభావంతో శాంతియుతంగా ఉండాలన్నారు. చట్టం ముందు అందరు సమానులేనని చట్టాలకు లోబడి ఉండాలన్నారు. కర్నూలు తాలుక పోలీస్ స్టేషన్ పరిధిలోని బాలాజీనగర్–స్టాంటన్‌పురం మధ్యలో ఒక పోలీస్ ఔట్ పోస్టు ఏర్పాటు చేయాలని మత పెద్దలు ఎస్పీకి విన్నవించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా, కర్నూలు ఇంచార్జ్ డిఎస్పీ శ్రీనివాసాచారి, మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదంలో షాపులు దగ్ధం








**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** అగ్ని ప్రమాదంలో రెండు షాపులు దగ్ధమైన సంఘటన మండల కేంద్రమైన ఓర్వకల్లులో చోటు చేసుకుంది. బాధితులు శేష పనిశెట్టి, కొవ్వూరు సునీల్ కుమార్ శెట్టిలు తెలిపిన వివరాల మేరకు కెనరా బ్యాంకు ఎదురుగా ఉన్న ధనలక్ష్మి ఎలక్ట్రికల్స్, శ్రీరామ్ బేకరీలో మంగళవారం అర్ధరాత్రి అగ్ని ప్రమాదం జరిగిందన్నారు. విషయం తెలుసుకున్న పోలీసులు వచ్చి చూసేసరికి రెండు షాపులు పూర్తిగా కలిపోయాయని, ఫైర్ సిబ్బంది మంటలు అదుపులోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నించినా అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయిందన్నారు. సునిల్ శెట్టి షాపులో రూ. 25వేలు నగదుతో పాటు సామాగ్రి, వస్తువులు కాలి బూడిదయ్యాయని తెలిపారు. శేషపని శెట్టి షాపులో రూ. 38వేల నగదుతో పాటు వస్తువులు కాలి బూడిదయ్యాయని, ఎలక్ట్రికల్ షాపు నందు సుమారు రూ. 7లక్షల50వేలు విలువ గల వస్తువులు కాలి బూడిదైపోయి నష్టం వాటిల్లిందని, బేకరీ షాపులో రూ. 6లక్షలు విలువ చేసే సామాగ్రి బూడిదైందని ప్రభుత్వం తమను ఆదుకోవాలని బాధితులు కోరారు.

# నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాం

## ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి



శంకుస్థాపన కార్యక్రమంలో ప్రజలకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే కోట్ల

డోన్, మేజర్‌న్యూస్: పరిశ్రమలు స్థాపించడం ద్వారా స్థానికంగా ఉండే నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఎంతో ఆస్కారం ఉంటుందని డోన్ నియోజకవర్గం ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని జగదుర్తి గ్రామ సమీపంలో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేయబోతున్న ఎంఎస్ఎంఈ ఇండస్ట్రీయల్ పార్క్‌కు కొరకు శంకుస్థాపన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కోట జయసూర్యప్రకాశ్‌రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని ఆయన చేతుల మీదుగా బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు 35 ఎకరాల విస్తీర్ణంలో, దాదాపు రూ. 10కోట్ల వ్యయంతో అభివృద్ధి చేయనున్న ఈ ఎంఎస్ఎంఈ ఇండస్ట్రీయల్ పార్క్ ద్వారా స్థానిక నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. ఈ పార్క్ ప్రాంతీయ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంలో దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఐఐసి వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ అభిషిక్త్ కిషోర్, జగదుర్తి, ఉడు ములపాడు గ్రామాల కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై నిఘా

## –పోలీస్ శాఖకు డ్రోన్ కెమోరాలు అందజేత



ఎస్పీ అధిరాజ్‌సింగ్ రాణాకు డ్రోన్‌లను అందజేస్తున్న సిమెంట్ కంపెనీ ప్రతినిధులు

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై నిఘా పటిష్టం చేయనున్నట్లు నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా తెలిపారు. బుధవారం కొలిమిగుండ్ల అల్ట్రాటెక్ సిమెంట్ కంపెనీ యాజమాన్యం పోలీస్ శాఖకు సుమారు రూ. 7 లక్షల విలువ గల 4 డ్రోన్ కెమోరాలను నంద్యాల ఎస్పీ కార్యాలయంలో అందజేసినట్లు ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా పోలీస్ శాఖలో డ్రోన్ వ్యవస్థను బలోపేతం కానుందని, ప్రతి సబ్ డివిజన్‌కు డోన్ వినియోగించగల నైపుణ్యం గల పోలీసులను నియమించి వారికి డ్రోన్ కెమోరాలను ఇచ్చి చట్టవ్యతిరేక కార్యకలాపాలను అడ్డుకట్ట వేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుంది. డ్రోన్ ద్వారా శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, ట్రాఫిక్ జామ్ ఏర్పడకుండా ట్రాఫిక్ నియంత్రణకు, దొంగలను గుర్తించేందుకు, పారిపోతున్న నేరస్తులను గుర్తించేందుకు ఉపయోగపడుతుందని అన్నారు. అనంతరం 4 డ్రోన్ అందించిన సిమెంట్ కంపెనీ యజమాన్యంను, ఒక్క డ్రోన్ ఆర్‌జీఎం కళాశాల ప్రతినిధులను ఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమంలో అల్ట్రాటెక్ సిమెంట్ కంపెనీ ప్రతినిధులు అంజన్ ప్రకాష్, వంశీకృష్ణ, ఆర్‌జీఎం కళాశాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# 4వ పట్టణ సిఐగా విక్రమ సింహ



**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** నగరంలోని 4వ పట్టణ సిఐగా విక్రమ సింహ పదవీ బాధ్యతలు చేపట్టనున్నారు. గత ఆదివారం 4వ పట్టణ సిఐగా విధులు నిర్వహిస్తున్న మధుసూదన్ గౌడ్ ఏసిబికి పట్టుబడడంతో ప్రస్తుతం 4వ పట్టణ ఇంచార్జ్ సిఐగా తాలుక సిఐ శ్రీధర్ కొనసాగుతున్నాడు. అనారోగ్య రీత్య కొద్దిరోజులుగా సెలవులో ఉండి రెండ్రోజుల క్రితమే విఆర్‌లో బాధ్యతలు చేపట్టిన విక్రమసింహను కర్నూలు రేంజ్ డిఐజి కోయ ప్రవీణ్ 4వ పట్టణ సిఐగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. సిఐ విక్రమ సింహ గతంలో కర్నూలు 1టౌన్, తాలుక, ఆదోని, ఎమ్మిగనూరు రూరల్ స్టేషన్లలో పని చేశారు.

# తిరుపతి పోటీలకు ఎంపికైన సామపద్య నాటకం

**కర్నూలు కల్చరల్, మేజర్‌న్యూస్ :** జూలై 19నుంచి 26వ తేదీ వరకు తిరుపతి మహతి ఆడిటోరియంలో జరిగే పద్య నాటక పోటీలకు టీజీవి కళాక్షేత్రం కర్నూలు వారి జగదేక సుందరి సామపద్య నాటకం ఎంపికైనట్లు అభినయ ఆర్ట్స్ అధ్యక్షులు బియన్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు టీజీవి కళాక్షేత్రం అధ్యక్షులు పత్తి ఓబులయ్యకు సమాచారం అందించారు. నాటక ప్రదర్శన జూలై 20న 4గంటలకు మహతి ఆడిటోరియంలో ప్రదర్శించాలన్నారు. ఈ నాటకానికి పద్య రచన దర్శకత్వం పత్తి ఓబులయ్య నిర్వహించారు. తిరుపతికి ఎంపికైన సందర్భంగా నాటక కళాకారులను ఆయన అభినందించారు.

# పెరుగుతున్న కరోనా కేసులు

## – ప్రజలు అప్రమత్తంగా ఉండాలి సూపరింటెండెంట్



ఇంచార్జ్ సూపరింటెండెంట్ శ్రీరాములు

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** దేశవ్యాప్తంగా కరోనా కేసులు పెరుగుతుండంతో కర్నూలులో కూడా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కర్నూలు ఆసుపత్రి ఇంచార్జ్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీరాములు తెలిపారు. బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ గత మూడురోజుల్లో మూడు కేసులు నమోదు అయ్యాయని వీటి సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉన్నందున ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. కరోనా బాధితుల్లో ఓ వైద్యురాలు కూడా ఉన్నట్లు తెలిపారు. ప్రజలు ఎక్కడ కూడా గుంపులు గుంపులుగా ఉండకూడదని మాస్కు పెట్టుకొని తిరగాలన్నారు. అప్రమత్తతోనే కరోనా కట్టడి సాధ్యమవుతుందని డాక్టర్ శ్రీరాములు తెలిపారు.

# విష రహిత ఆహారాన్ని అందించడమే ప్రకృతి రైతుల లక్ష్యం




సమావేశంలో మాట్లాడుతున్న డీఐవో

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** విష రహిత ఆహారాన్ని అందించడమే తమ లక్ష్యమని ఎస్పీకే రైతుల లక్ష్యమని జిల్లా వ్యవసాయాధికారి మురలీకృష్ణ అన్నారు. బుధవారం నంద్యాల రామకృష్ణా డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో ప్రకృతి వ్యవసాయ, దేశవాలి ఇతర మేళ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎస్పీకే వ్యవసాయం చేస్తున్న రైతులు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా డీఏవో మాట్లాడుతూ ఎస్పీకే రైతులు విదేశీ లేదా నాటువిత్తనాల గొప్పదనాన్ని, వాటిఔషధ గుణాలు, పోషక విలువల గురించి వివరించారు. హైబ్రీడ్, జన్యుమార్పిడి చేసిన విత్తనాలను పండించడం వలన రసాయనిక ఎరువులు, పురగు మందుల వాడకం మితిమీరిందని అన్నారు. దీని వలన మనిషి ఆరోగ్యం, మట్టి ఆరోగ్యం పాడవుతుంది తెలిపారు. వ్యవసాయంలో విదేశీ విత్తనాలను వాడుట వలన రసాయన ఎరువులు అవసరం లేదని, గో ఆధారితంగా పండించుకోవచ్చునని అన్నారు. పురుగులు, తెగుళ్ళు తక్కువగా ఆశిస్తాయని అన్నారు. ఎస్పీకే విధానాలతో ఖర్చు లేకుండా తయారు చేసుకోవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో గోస్పాడు మిలేట్స్, ఫెడ్ పార్మర్స్, ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్స్ బాల మద్దిలేటి, చందు, సుబానీ, శ్రీకాంత్, మాధవరావు, మణికంఠ, తదితరులు పాల్గొన్నారు.